ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| శుక్రవారం, సెప్టెంబర్ 5, 2025 | సంపుటి - 21 | సంచిక 351 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

- గ్రామ స్థాయి వరకు రెవెన్యూ సేవలు
- ఐదువేల మంది జీపీవోల నియామకం
- ఈనెల 5న నియామక పత్రాలు అందజేయనున్న ముఖ్యమంత్రి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, నినాదం:**

గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల ( జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. 7



## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

### కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

**నాగర్‌కర్నూల్, నినాదం:**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. 7

## స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి



నల్గొండలో విషాదం చోటు–చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. 7

## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

### అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి

### లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం

ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది.




# అయ్యోడు లేడు.. అవ్వోడు లేడు..






## కరీంనగర్‌లో ఎవరిగోల వారిదే

## హస్తం ఆగమ్యగోచరం

- గాడితప్పిన ఐక్యత .. లోపించిన సఖ్యత
- కీలకంగా పదవులు భర్తీ ▪ రేవంత్ కోరిక తీరేనా?
- స్థానిక పోరులో నెగ్గేదెవరు, తగ్గేదెవరు ?

**సంపత్ పూసాల**

**కరీంనగర్, సెప్టెంబర్ 04(నినాదం):**

ప్రజలు,కార్యకర్తలు,ఓటర్లు ఎంత బలంగా ఉన్నా సరైన నాయకత్వంలేక ఒక్కోసారి ఫలితం పక్కింటి గడపత డుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇలాగే ఉంది. కార్పోరేషన్ కైవసం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కోరిక కొండెక్కేలా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన కాంగ్రెస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 9స్థానాల్లో విజయం సాధించింది. సరైన నాయకత్వం లేక క్షేత్ర స్థాయిలో మాత్రం ఇంకా పట్టు సాధించలేకపోయింది.వెరసీ కరీంనగర్ లో పార్టీ పరిస్థితి అయ్యోడు లేడు, అవ్వోడు లేడు అన్న చందంగా మారింది.

### మరోకారణంగా నామినేటెడ్ పదవుల భర్తీ ..

కాగా జిల్లా స్థాయిలో ఒక్క సూడా చైర్మన్ మినహా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఓ కార్పొరేషన్ చైర్మన్ గాని మార్కెట్ కమిటీలు, దేవస్థానం చైర్మన్ లు,పార్టీ ఇతర ఏ నామినేటెడ్ పదవులు నియమించక పోవడంతో 10 ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్థానిక లీడర్లలో ప్రభుత్వం,పార్టీ అధిష్టానంపై తీవ్ర అసమ్మతి నెలకొంది. అదేవిధంగా జిల్లాలో డిసిసి పదవి, అసెంబ్లీ ఇంచార్జి పదవి సైతం ఖాళీగానే ఉండగా, ఇటీవలే అసెంబ్లీ ఇంచార్జి గా ఉన్న పురమళ్ళ శ్రీనివాస్ ను పార్టీ సస్పెండ్ చేసింది. ఇక పార్లమెంట్ ఇంచార్జి గా ఉన్న వెలిచాల రాజేందర్ రావు ఎన్నికలు వస్తేనే కరీంనగర్ గుర్తుకు వస్తుందనేది స్థానిక నానుడి. ఆయన స్థానికంగా ఉండడనే వాదన ఇక్కడ బలంగా ఉంది. అధిష్టానం గుర్తింపు కోసం హైదరాబాద్ కేంద్రంగా ఉండి అక్కడినుండే పత్రిక ప్రకటలు ఇస్తూ, పార్టీని నడిపిస్తున్నారు. ఒకవేళ జిల్లాకు




వచ్చినా ఆయన ఒక వర్గానికి నాయకత్వం వహిస్తూ,మంత్రి పొన్నం ప్రభాకర్ కు మద్దతుదారునిగా సిఎం దృష్టిలో పడే విదంగా వ్యవహరిస్తున్నారు.ఇది పార్టీని మరింత అయోమయం లో పడేసింది.

మరొక నాయకులు కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి పార్టీ అధికారంలో లేకున్నా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఉనికి ఉందీ అంటే ఆ క్రెడిట్ నరేందర్ రెడ్డి కే దక్కింది. ప్రతి పక్షం లో ఉన్నా ప్రభుత్వం ను నిలదీయడంలో, కార్యకర్తల తో కార్యక్రమాలు చేపట్టి ధర్నాలు నిరసనలు చేయడంలో కాంగ్రెస్ జిల్లాలోనే గట్టి ఉనికి సాధించింది.ఏదేమైనా నరేందర్ రెడ్డి సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్టీకి న్యాయం చేశాడనే చెప్పాలి. పార్టీ గుర్తించి ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం సూడా చైర్మన్ గా అవకాశం ఇచ్చింది. ఆ బాధ్యతల్లో భాగంగా చైర్మన్ గా అతని పరిధిలో కార్యక్రమాలు చేస్తూ, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ లో ఈయనది మంత్రి శ్రీధర్ బాబు వర్గం. దీంతో పార్టీ లో ముందుకు పోలేక, వెనుకకూ రాలేక అయోమయం లో ఉన్నారు.. ఇక ఈ మధ్యనే పార్టీ లో పూర్తి స్థాయిలో పాల్గొని గ్రాడ్యుయేట్ ఏమైల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన అల్పోర్స్ నరేందర్ రెడ్డి సైతం ఎన్నికలు ముగిసినప్పటి నుండి ఈ వర్గ పోరుతో ఎటూ తేల్చుకోలేక సందిగ్ధంలో ఉండిపోయారు.

పార్టీ కొరకు పని చేసి ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచన ఉన్నా పొన్నంతో ఉండాలా, ఏంఎల్ఏ లతో పని చేయాలనేది తేల్చుకోలేక ఇక్కడి వర్గ పోరులో ఆయనా ఒక వర్గంగానే మిగిలిపోయారు. ఏం ఎల్ సి ఎన్నికలలో పార్టీ నేతలు పూర్తి స్థాయిలో పని చేయలేదని నరేందర్ రెడ్డి కాస్త అసంతృప్తిగానే ఉన్నట్లు తెలిసింది. కింది స్థాయి నాయకులు పూర్తి స్థాయిలో పని చేయలేదని. ఇకనైనా అధిష్టానం పార్టీ, నామినేటెడ్, పదవులు ఇచ్చి ఈ వర్గాలను పిలిపించి మాట్లాడి ఏక తాటిపైకి తేవాలని,అప్పుడే కార్పొరేషన్ గెలుపు, పార్టీ బతికే పరిస్థితి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు, పార్టీ శ్రేణులు అభిప్రాయపడున్నారు.

### పేరుగాంచిన జిల్లాకు పెద్దదిక్కు కరువు..

ప్రభుత్వం వచ్చి పొన్నంకు మంత్రిపదవి లభించినా ఆయన సిద్దిపేట జిల్లాకే పరిమితం కావటం, కరీంనగర్ జిల్లా పై ద్రుష్టి పెట్టక పోవడం,వెరసీ ఇంత పేరొందిన జిల్లాకు ఒక్క రాష్ట్ర స్థాయి పదవీ లేకపోవడంతో పార్టీ ఇంకా బలహీన స్థితికి చేరింది. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్ బల్దియా పై హస్తం జెండా ఎగురాలంటే ప్రస్తుత పరిస్థితి లో 66 డివిజన్ లలో సగానికి పార్టీ అభ్యర్థిని ఖరారుచేయాల్సి ఉంది. ఇదొక బలమైన లోటుగా భావించాలి. దీనికి గ్రూపురాజకీయాలు, వర్గాలే ప్రధాన కారణంగా నిలిచాయి. మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబుల వర్గాలు ఒకే తాటిపై నడిస్తే తప్ప పార్టీ లక్ష్యాన్ని తాకే పరిస్థితి కనిపించటం లేదు. కనుక ఇకనైనా సిఎం రేవంత్ ఈ జిల్లా పై ప్రత్యేక ద్రుష్టి సారించి జిల్లాను గాడిలో పెట్టాలని పార్టీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

### బీఆర్ఎస్, బీజేపీలకు సదవకాశం..

ఇక ప్రతిపక్ష పార్టీలయిన బిఆర్ఎస్,బీజేపీలకు పై పరిస్థితులు ఓ సదవకాశంగా మారాయి. విషయానికొస్తే బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండిగత అసెంబ్లీ ఎన్నికలలో 5 స్థానాల్లో గెలిచినా, ఆపై 4 సిట్ల కు పరిమితం అయ్యింది. జగిత్యాల ఏమైల్యే కాంగ్రెస్ లోకి వెళ్ళిపోయారు. నగరంలో మంచి పట్టున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే బీసీనేత గంగుల కమలాకర్ ఉన్నా అధికారం లేదనే భావనతో మాజీ కార్పొరేటర్లు, చోటా, మోటా నాయకులు వివిద పార్టీలలోకి వెళ్ళిపోయారు. గంగుల సైతం గెలిచి రెండేళ్లయినా పార్టీ పరంగా అభివృద్ధి కొరకు పూర్తి స్థాయిలో పని చేయలేక పోవడం తన స్థామర్ధ్యాన్ని కాస్త బలహీనపర్చింది. కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చి నియోజక వర్గ ప్రజలకు నమ్మకాన్ని కల్గించిఉంటే బీఆర్ఎస్ పరిస్థితి ఇంకాస్త ఆశాజనకంగా ఉండేది.

ఇక బిజెపి పరిస్థితికొస్తే అన్ని తానై నడిపిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ప్రజల్లో విశ్వతమైన ఆశలు కలవు. నగరంలో 66 డివిజన్ లు 3లక్షల 60 వేల ఓట్లలో యువకులు ఎక్కువగా ఉండడం,వారు బిజెపి అంటే మొగ్గు చూపడం వెరసీ ప్రధాని మోదీ సంస్కరణలు మెండుగా ఉండడం కలిసొచ్చే అంశాలు. బిజెపి పార్టీ లో సంజయ్ వర్గ పోరుకు తావివ్వకుండా ముందే జాగ్రత్త వహించారు. ఇంత ఉన్నా కార్పొరేషన్ లో జెండా ఎగురవేయాలి అంటే కింది స్థాయి నుండి నాయకుల వరకు బాగానే శ్రమించాల్సిఉంటుంది.మరి మంత్రి సంజయ్ దానికనుగుణంగా వ్యవహరిస్తారా, గంగుల అధికారపార్టీ బలహీనతను అందిపుచ్చుకుంటారా అనేది వేచిచూడాల్సిందే.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### కొడంగల్ ఎంతో.. నాకు కామారెడ్డి కూడా అంతే

### ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం



- నష్టపోయిన విద్యార్థులకు భరోసా
- జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన
- భాధిత ప్రజలతో చర్చించిన సీఎం రేవంత్

7

**కామారెడ్డి,సెప్టెంబరు4(నినాదం):**

నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజక వర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్.

## నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలి

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

## గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్‌గా తెలంగాణ



- ఈ లక్ష్య సాధనలో కీలక భాగస్వామిగా ఉండండి
- 'ఏఐ' ఆర్‌అండ్ డీ సెంటర్‌ను ఏర్పాటు చేయండి
- డీప్-టెక్, ఏఐ స్టార్టప్ లలో పెట్టుబడులు పెట్టండి
- 'యూఏఈ' ప్రభుత్వాన్ని కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్' గా మార్చాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని, ఈ లక్ష్య సాధనలో యూఏఈ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. యూఏఈ పర్యటనలో భాగంగా ఆ దేశ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ ఏఐ, డిజిటల్ ఎకానమీ అండ్ రిమోట్ వర్క్ అప్లికేషన్స్ ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాతో గురువారం ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్' గా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ తదితర ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

▸▸తరువాయి 7లో..

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షన సాయం అందించి రాష్టాన్ని ఆదుకోండి
- దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు

7





### ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు

- చైనాతో సంబంధాలు మెరుగుపర్చినా మోదీకి థ్యాంక్స్ చెప్పరా
- మీ వ్యాపారాలకు రాజకీయాలను వాడుకుంటారు
- రాజకీయ నాయకులయ్యాక మాలాంటి వాళ్లను ఓడించాలని చూస్తారు
- స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితిని నేను కల్పిస్తా
- భయపడుతూ ఎన్నాళ్లు వ్యాపారం చేస్తారు ▪ అధికారులకు సహక రించాలని కోరిన
- కేంద్ర మంత్రి బండి సంజయ్

7

### తదుపరి తరం సంస్కరణలు అవసరం

అందుకే జిఎస్టీ సంస్కరణలకు శ్రీకారం

- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ

7

**IN THE COURT OF THE HON' BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT SEC' BAD**
**O.S.No. 633 of 2020**

Between:
Canara Bank, R. P. Road Branch, Sec' bad ....Plaintiff
And
Sri Satish Kamath and another ....Defendants
To
1.Sri Satish Kamath S/o Gokuldas Kamath, aged about 40 years,Occ: Business, R/O 8-1-355 & 359, Behind Mehaboob College, Shivaji Nagar, Sec'bad-500003. PH NO: 7702213285.
2.Sri Sunil Kamath S/o Gokuldas Kamath,aged about 49 years, Occ: Business, R/O 8-1-360, Shivaji Nagar,Secunderabad-500003. PH NO: 8712403285.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.2,66,408/- together with costs and future interest. you hereby summoned to appear before the Hon'ble Court in person on the 25th September, 2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
**//By Order of the Court//**
**N. VENUGOPALARAO**
ADVOCATE
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4, SRL COLONY, KOTHAPET, HYDERABAD
98492 64568

**IN THE COURT OF THE HON BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT SEC BAD**
**O.S.No. 1212 of 2021**
**Between:**
Canara Bank,A.F.S.Begumpet Branch, Sec'bad **...Plaintiff**
And
Sri Konda Yadhagiri **....Defendant**
TO
Sri Konda Yadhagiri S/o Chandra Goud, aged about 54 years,Occ: Cab Driver, R/O Plot No.76/B, Godavari Homes Vennelagadda, Jeedimetla, R. R. Dist., PH NO: 9100561975.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.2,06,712/- together with costs and future interest. You are hereby on summoned to appear before the Hon'ble Court in person on the **25th September, 2025**, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
**//By Order of the Court//**
**N. VENUGOPALARAO**
ADVOCATE
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4, SRL COLONY, KOTHAPET, HYDERABAD
98492 64568

# మానవ మహోపకారి ప్రవక్త ముహమ్మద్

**మీలాద్ - ఉన్ - నబీ సందర్భంగా**




అరబ్బుల మత, రాజు కీయ నాయకుడు, ఇస్లాం చివరి ప్రవక్త ముహమ్మద్ లేదా మహమ్మద్. ముస్లింలు ఇస్లాంను, విశ్వేశ్వరో పాసక మతముల ప్రకటనలో చివరి మెట్టుగా భావిస్తారు. ఇస్లాం పరంపర ఆదామ్ ప్రవక్తతో ప్రారంభ మైనది. అనేక ప్రవక్తల గొలుసు క్రమంలో మహమ్మద్ చివరివారు. ముస్లిమేతరులు సాధారణంగా మహమ్మద్ ను ఇస్లాం మత స్థాపకునిగా భావిస్తారు. కాని ఇస్లాం మతం ప్రారంభమైంది ఆది పురుషుడైన ఆదమ్ ప్రవక్తతో అని విశ్వాసం. సాంప్రదాయ ముస్లిం జీవితకర్తల ప్రకారం మహమ్మద్ సి.570లో మక్కాలో జన్మించి, 8వ జూన్, 632లో మదీనాలో పరమ పదించారు. మక్కా, మదీనా రెండూ అరేబియా ద్వీపకల్పం లోనివే. ఖురాన్ లో "ముహమ్మద్ " అని పేర్కొన బడింది. ముహమ్మద్ అనే పదానికి అరబ్బీ మూలం హమ్ (హ-మ్-ద్) అర్థం. హమ్ద్ పదానికి ము చేర్చిన ముహమ్మద్ అగును. అంటే శ్లాఘించ బడిన వాడు లేదా కీర్తించ బడినవాడు అని అర్థం. ఈ పేరునే ముహమ్మద్, మొహమ్మద్, మహమ్మద్, మహ్మద్ అని రాస్తారు. టర్కీవాసులు మహ్మెట్ లేదా మహమెట్ అని, అహ్మద్ అనీ పలుకుతారు. మహమ్మద్ తొలి ముస్లిం మూల నివేదిక ప్రకారం 611లో 40 ఏళ్ల వయసులో హిరా గుహలో ధ్యానం చేస్తుండగా, దివ్య దృష్టిని పొందారు. ఈ విషయాన్ని సమీప వ్యక్తులకు వెల్లిస్తుండగా, దేవ దూత జిబ్రాయిల్ ఆయనకు కనిపించి, ఖురాన్ ప్రవచనాలను గుర్తు పెట్టుకుని, ఇతరులకు బోధించమని అల్లాహ్ ఆదేశించినట్లు చెప్పుతారు. మహమ్మద్, అరబ్బులకు తెలిసిన జుదాయిజమ్ (యూదు మతము)ను కాని క్రైస్త వ మతాన్ని కాని పూర్తిగా తిరస్కరించ లేదు. ఇబ్రాహీం ప్రవక్త అవలంబించిన ఇస్లాం మత మును ప్రకటిస్తున్నాని చాటారు. తక్కువ సమ యంలోనే అనేకుల విశ్వాసం పొందినా, విగ్రహారా ధనావలంబీకులైన అరబ్ తెగల ద్వేషాన్ని తప్పించు కోవడానికి తాత్కాలికంగా 622లో మక్కా నుండి వలస వెళ్లి, తన సహచరులతో కలిసి యస్రిబ్ (నేటి మదీనా)లో స్థిరపడినారు. ఇక్కడే మహమ్మద్ తొలి ముస్లిం సముదాయమును స్థాపించి, నాయకుడయినారు. తర్వాత ఖురేషులు మరియు మదీనా వాసులైన విశ్వాసులకు మధ్య జరిగిన యుద్ధంలో మహమ్మద్, ఆయన అనుచరులు విజయం సాధించారు. మహమ్మద్ మృతి చెందే నాటికి అరేబియా ద్వీప కల్పాన్ని సమైక్య పరచి, ఉత్తరాన సిరియా మరియు పాలస్తీనా ప్రాంతాలలో ఇస్లాంను వ్యాపింప చేశారు. మహమ్మద్ తర్వాత ఖలీఫాల నేతృత్వంలో ఇస్లామీయ సామ్రాజ్యం పాలస్తీనా, సిరియా, ఇరాక్, ఇరాన్, ఈజిప్టు, ఉత్తర ఆఫ్రికా, స్పెయిన్ దేశాలకు వ్యాపించింది. ముస్లింలు, ముస్లి మేతరుల మధ్య వర్తక సంబంధాలు, మత ప్రచార కార్యకలాపాలు మహమ్మద్ ప్రవచించిన మతాన్ని భూమి నలు చెరగుల వ్యాప్తి చెందించడానికి దోహద పడ్డాయి. ముహమ్మద్ జీవితాన్ని గురించి ఖురాన్, సీరత్ హదీస్ సేకరణలు తెలుపు తున్నాయి. హదీత్ సేకరణలలో ముహమ్మద్ జీవితానికి సంబంధించిన అనేక అప్రామాణిక సాంప్రదాయాలు ముస్లిం ముస్లిమేతర పండితులు విశ్వగ్రంగా అంగీకరిస్తారు. అయితే ముహమ్మద్ చారిత్రక, జీవిత విశే షాలను మాత్రం అందరూ అంగీకరిస్తారు. 20 ఏప్రిల్, 570 లో రబీ అల్-అవ్వాల్ పన్నెండవ రోజు మక్కాలో ప్రవక్త ముహమ్మద్ జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారు. షియాల ప్రకారం 26 ఏప్రిల్ 571గా భావిస్తారు. ముహమ్మదు ప్రవక్త కొన్నిరోజులు అనారోగ్యం పాలయ్యారు, తదనంతరం 63 సంవత్సరాల వయస్సులో మదీనా నగరంలో 8 జూన్ 632 సోమవారం పరమ పదించారు. మహమ్మదు ప్రవక్త, చాలా సంవత్సరాలు వర్తకుడుగాను, ప్రబోధకుడి గానూ గడిపారు. తాను కరవాలాన్ని చేబట్టింది కేవలం 10 సంవత్సరాలు మాత్రమే. అదియూ స్వీయ, ముస్లింల రక్షణకొరకు మాత్ర మే యుద్ధాలు చేశారు. ఈ శకానికి హిజ్రీ శకం అంటా రు. ఇస్లామిక్ క్యాలెండర్లో రబీ ఉల్ అవ్వల్ 3 వ నెల, దీనిని హిజ్రీ క్యాలెండర్ అని కూడా పిలుస్తారు. అరబిక్ లో, "రబీ" అనే పదానికి వసంతం అని, "అల్ అవ్వాల్" అంటే మొదటిది అని అర్థం. అందువల్ల రబీ ఉల్ అవ్వల్ మొ త్తం 'ది ఫస్ట్ స్ప్రింగ్' గా అనువ దించారు. రబీ ఉల్ అవ్వ ల్ ఇస్లామిక్ చరిత్రలో అత్యంత ముఖ్య మైన నెల. పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (స) జన్మిం చడం ద్వారా ఈ నెలకు ప్రాముఖ్యత చేకూరింది. ఇది మాన వ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మరియు గొప్ప సంఘ టన. కాబట్టి, ఈ నెలను ప్రవక్త (స) పుట్టిన నెల అని పిలు స్తారు. మహమ్మద్ ప్రవక్త పేరు ఉచ్చరించి నపుడు సల్లల్లా హు అలైహి వస ల్లమ్ (అతని మీద శాంతి కలుగుగాక) అని పలు కుతారు. ముస్లింలు మహమ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని మీలాద్ - ఉన్ - నబీగా జరుపు కుంటారు.

# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

**అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం**
**6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 4(నినాదం) :**గణేశ్ మహా నిమజ్జనానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగ నంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాం తంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచ కొండ కమిషనర్ సుధీర్ బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీపీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగినది బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్పల్లి జోన్లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500కుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్గా పిలువబడేది)
నమోదిత ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గూండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్ 2), బిల్డింగ్ నెం.Q2, ఔరం క్యూ పార్క్, జెన్ 4/1, TTC, థాణె బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవి ముంబై-400710.
అధీకృత అధికారి చిరునామా: జోనల్ ఆఫీస్, వైరా రోడ్, SBI బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్గా పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్లో విలీనమైనది, తదుపరి శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు 30.11.2022న దాని చేరికతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్గా మారినది) యొక్క అధీకృత అధికారి అయినా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.
రుణగ్రహీతలు సదరు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ ఇందులో తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **03 సెప్టెంబర్ 2025**న లాంఛన ప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు & చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం |
|---|---|
| 1) **అనూష మోర్ల, భర్త మోర్ల శ్రీనివాస్,** వయస్సు: 47 సంవత్సరాలు, R/o. ఇం.నం.11-4-65/1బి, నెహ్రూ నగర్, భవాని మెస్, ఖమ్మం (జి), పిన్ కోడ్: 507001, సెల్ నం: 8328163508 .........రుణగ్రహీత నెం.1.<br>2) **మోర్ల శ్రీనివాస్, తండ్రి కనకయ్య,** R/o. ఇం.నం. 11-4-65/1బి, నెహ్రూ నగర్, భవాని మెస్, ఖమ్మం (జి), పిన్ కోడ్: 507001, సెల్ నం: 9642000909. ......... సహ రుణగ్రహీత/గ్యారంటర్ నెం.1.<br>3) **మోర్ల హనుమంత రావు, తండ్రి వెంకటేశ్వర్లు,** వయస్సు: 45 సంవత్సరాలు, R/o. ఇం.నం. 5-52, బోనకల్, ఖమ్మం (జి), పిన్ కోడ్: 507204, సెల్ నం: 6300810511. ........సహ రుణగ్రహీత/గ్యారంటర్ నెం.2. | **రూ.33,04,100/-** (రూపాయలు ముప్పైమూడు లక్షల నాలుగు వేల ఒక వంద మాత్రమే) |

**ఆస్తి వివరణ: KHMAMTF2103200005 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు: మోర్ల అనూష, డాక్యుమెంట్ నం. **3736/2021.** పెద్దంబర్పేట్ నగరపంచాయతీ పరిధిలో ఉండి రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ మండలం, పెద్దంబర్పేట్ గ్రామం వద్దగల సర్వే నం.లు 355,356 మరియు 357 లోని కాంపాక్ట్ బ్లాక్లో 285.00 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ నం.61 మరియు 235.00 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాట్ నం.62, మొత్తం 520 చ.గ.లు. విస్తీర్ణం. **సరిహద్దులు:** తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: 25 అ. వెడల్పు రోడ్, ఉత్తరం: 25 అ. వెడల్పు రోడ్ (N.H.No.9), దక్షిణం: 25 అ. వెడల్పు రోడ్.

ఇందులో పైన తెలిపిన స్థిరాస్తి SFL యొక్క అధీకృత అధికారి, చట్టబద్ధ లాంఛనప్రాయ స్వాధీనతలో ఉన్నదని మరియు రుణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి SFL యొక్క ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో తెలిపిన పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తులలో వేటితోనైనా వ్యవహరించుటనుండి/అన్యక్రాంతం చేయుటనుండి అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపంలో బదిలీ చేయరాదని సాధారణ ప్రజలను హెచ్చెరించేందుకు కూడా ఈ నోటీసు ఇవ్వడమైనది.
ప్రదేశం: ఖమ్మం
తేది: 03.09.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
IKF Home Finance
ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, మై హోమ్ ట్విట్జా, 11వ అంతస్తు, ఎపిఐఐసి హైదరాబాద్, నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500 081.

**స్వాధీనతా ప్రకటన** స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ( ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.:LNSDD04323-240009930<br>1) శ్రీ నెర్లవార్ నాగరాజ్ గౌడ్ తండ్రి నెర్లవార్ విట్టల్ గౌడ్,<br>2) శ్రీమతి నెర్లవార్ చంద్రకళ భర్త నెర్లవార్ విట్టల్ గౌడ్, | సిద్దిపేట జిల్లా, సిద్దిపేట రూరల్ మండలం, పుల్లూర్ (జి.పి) గ్రామం వద్ద 229.00 చ.గ.ల విస్తీర్ణములో 568.75 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఏసిసి కలిగి ఇ.నెం. 8-65/1తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** శ్రీమతి ఒగ్గు కవిత గృహము, **తూర్పు:** శ్రీ గందేసిరి అంజయ్య గృహము, **పడమర:** శ్రీ గందేసిరి భాగయ్య గృహము. | 18.06.2025<br>రూ. 11,42,945.92/-<br>(రూపాయలు పదకొండు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల లనభై ఐదు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే), | 04.09.2025 |

తేది: 04.09.2025,
ప్రదేశం: సిద్దిపేట, తెలంగాణ,
సం/- అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
NEOGROWTH
Lending simplified. Growth amplified.
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059, టెలి: 91 22 4921 9999, www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

**వేలం/అమ్మకపు ప్రకటన** అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనలను చూడుము)
స్థిరాస్తుల అమ్మకానికి వేలం ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడుతూ

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) & 9 క్రింద నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్గా" రెఫర్ చేయబడును)కు తనఖాపెట్టిన స్థిరాస్తులకు సంబంధించి SARFAESI యాక్ట్ 2002తోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి ద్వారా జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా సెక్యూర్డ్ క్రెడిటార్కు క్రింద తెలిపిన రుణగ్రహీత రుణం మొత్తం చెల్లించుటలో విఫలమైనందున వేలం అమ్మకం నిర్వహిస్తున్నట్లు ఈ నోటీసు జారీ చేయడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారములను వినియోగించుకొనుచూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) నిబంధనల క్రింద అధికారములను వినియోగించుకొనుచూ **నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ద్వారా తనఖాపెట్టిన క్రింద తెలిపిన ఆస్తులను నిర్మాణాత్మకముగా/భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది.
కావున క్రింద తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్కు చెందిన బకాయిల మొత్తం వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు, ఒప్పంద బకాయిలతో పాటు వడ్డీతో వసూలు చేసుకొనుటకు **నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సదరు షెడ్యూల్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్ముటకు నిర్ణయించినారు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా మరియు ఖాతా నెం./యాప్ ఐడి | రావలసిన బకాయి మొత్తం రూ. | డిమాండ్ నోటీసు తేదీ / స్వాధీనత తేది | రిజర్వు ధర / బయానా |
|---|---|---|---|---|
| 1. | **రుణ ఖాతా నెం./యాప్ ఐడి-1176531**<br>**1. 7హిల్స్ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ (దాని యజమానులు/అధీకృత సంతకం ద్వారా యాజమాన్య సంస్థ),** 6-3-665/6, నిమ్స్ హాస్పిటల్, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ.<br>**2. రేఖ,** నివాసం: ఫ్లాట్ నెం. 202, శ్రీ సాయి నివాస్, ప్రశాంత్ నగర్, కాప్రా, హైటెన్షన్, హైటెన్షన్ రోడ్, హైదరాబాద్-500062, తెలంగాణ, ఇవ్వవురి ఇక్కడ కూడా: ఇం.నెం. 4-35-487, జి1, అరుంధతి నిలయం, బాలకృష్ణ నగర్, కూకట్పల్లి, హైదరాబాద్-500072, తెలంగాణ. | 09.09.2024 నాటికి రూ. 31,98,054.53 (రూపాయలు ముప్పై ఒక్క లక్ష తొంభై ఎనిమిది వేల యాభై నాలుగు మరియు పైసలు యాభై మూడు మాత్రమే) | 24.09.2024 / 23.12.2024 | రూ. 39,95,000/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేలు మాత్రమే) / రూ. 3,99,500/- (రూపాయలు మూడు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ, హైదరాబాద్-500072, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్పల్లి సర్కిల్ క్రింద మరియు కూకట్పల్లి మండాయి, కూకట్పల్లి గ్రా॥, బాలకృష్ణా నగర్ వద్ద సర్వే నెం. 499లో 20.00 చ॥గ॥ లు లేదా 16.72 చ॥మీ॥ల (300.0 చ॥గ॥లలోనిది) అవిభాజ్యవాటా భూమి కలిగిన ప్లాట్ నెం. 35లోని "అరుంధతి నిలయం" నందు 900.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల గ్రౌండ్ ఫ్లోర్ (డోర్ నెం. 4-35-487/ఎఎన్/జి1, పిటిఐఎన్ నెం. 1240101214)లోని ఫ్లాట్ నెం. జి-1లో నిర్మిస్తున్న ఇంటి నెం. 4-35-487 యావదాస్తి. **సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు:** తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 44 లోని ఇల్లు, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 36 లోని ఇల్లు మరియు ఫ్లాట్ నెం. జి-1 కొరకు సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. జి-2, పడమర: ప్లాట్ నెం. 44లోని ఇల్లు, ఉత్తరం: పార్కింగ్ మరియు స్టెయిర్కేస్, దక్షిణం: ప్లాట్ నెం. 36లోని ఇల్లు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా మరియు ఖాతా నెం./యాప్ ఐడి | రావలసిన బకాయి మొత్తం రూ. | డిమాండ్ నోటీసు తేదీ / స్వాధీనత తేది | రిజర్వు ధర / బయానా |
|---|---|---|---|---|
| 2. | **రుణ ఖాతా నెం./యాప్ ఐడి-1171986 & 1173421**<br>**1. రెయిన్బో ఫిల్లింగ్ స్టేషన్, (దాని యజమానులు/అధీకృత సంతకం ద్వారా యాజమాన్య సంస్థ),** బండరైరియల్ గ్రా॥, సర్వే నెం. 191/ఎ/ఎ, అబ్దుల్లాపూర్మెట్, ఘట్కేసర్, హైదరాబాద్-501505, తెలంగాణ ఇక్కడ కూడా: ఫ్లాట్ నెం. జి-4, గ్రౌండ్ ఫ్లోర్, ఎం.కె. టవర్స్, సర్వే నెం. 114/2, బోడుప్పల్ గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, ఘట్కేసర్ మం॥, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్, హైదరాబాద్ -500092, తెలంగాణ.<br>**2. ఆర్థర్ పాల్ కత్తి,** 3-103/4/11, ఫ్లాట్ నెం. జి 4, ఎం కె టవర్స్, సరస్వతి నగర్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్-500092, తెలంగాణ. | 26.06.2023 నాటికి రూ. 37,52,800.42 (రూపాయలు ముప్పై ఏడు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందలు మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | 26.06.2023 / 25.01.2024 | రూ. 39,36,563/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల అరవై మూడు మాత్రమే) / రూ. 3,93,656.30 (రూపాయలు మూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల యాభై ఆరు మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి):** ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, ఘట్కేసర్ మం॥, బోడుప్పల్ గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 114/2లో నిర్మించబడిన ఫ్లాట్ నెంలు. 9,10,11 & 12లలో మొత్తం భూమి 760 చ॥గ॥లు లేదా 635.36 చ॥మీ॥లలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్య భూమి వాటాతో పాటు ఎం.కె. టవర్స్లో 975 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగి గ్రౌండ్ ఫ్లోర్లోని సగం పూర్తైన ఫ్లాట్ నెం. జి-4 యావదాస్తి. **మొత్తం భూమి మరియు సరిహద్దులు:** తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: 25' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెంలు. 8 & 13, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్ లో సగం పూర్తైన ఫ్లాట్ నెం. జి-4 కొరకు సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ & ఖాళీ ప్రదేశం, ఉత్తరం: లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం.

(ఎ) బిడ్లు దాఖలు కొరకు ఆఖరి తేదీ: 19.09.2025 న సా. 05.00 గం॥లకు ఇ-వేలం వెబ్సైట్ చిరునామా: https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షోర్ టవర్, 6వ అంతస్తు, రాజ్భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082 వద్ద నిర్వహించబడును.
(బి) బిడ్లు/వేలం కొరకు తేది, సమయం & ప్రదేశం: 22.09.2025న ఉ. 10.00 గం॥లకు ఇ-వేలం వెబ్సైట్ చిరునామా: https://www.bankeauctions.com, నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, 602, లేక్ షోర్ టవర్, 6వ అంతస్తు, రాజ్భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082 వద్ద నిర్వహించబడును.

ఏదైన ఇతర సమాచారం కొరకు శ్రీ ప్రతిక్ వర్మ, అధీకృత అధికారి (మొబైల్ నెం. +91-9819325686)ను పైన తెలిపిన చిరునామాలో సంప్రదించవచ్చును.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద 15 రోజుల చట్టబద్ధమైన నోటీసు**
సదరు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు హామీదారులు/తనఖాదారులను వేలానికి ముందే పైన తెలిపిన బకాయి మొత్తంతో పాటు నేటి వరకు వడ్డీ, మరియు అనుషంగిక ఖర్చులతో తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో పైన తెలిపిన తేదీన తనఖా ఆస్తులను వేలం వేసి మరియు ఏవైన బకాయిలు ఉన్నచో వడ్డీ/చార్జీలతో వసూలు చేయబడును.
తేది: 05.09.2025
ప్రదేశం: హైదాబాద్, తెలంగాణ
అధీకృత అధికారి
మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

సంపాదకీయం

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్ధంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జీఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎస్టీ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ- మండలి.. పండగ సీజన్ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జీఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# సిద్ది పొందిన విద్యా తాపసి ముద్దు రామకృష్ణయ్య

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా**



ఉన్నత ప్రమాణాలు గల విద్యావేత్తగా, సమున్నత ఆశయాలు గల ఉత్కృష్ట వ్యక్తిగా, విద్యారంగానికి సక్రమ దిశా నిర్దేశం చేసేందుకు, నిరంతరం శ్రమించి, జీవితాన్ని విద్యారంగ అభివృద్ధికి అంకితం చేసి, లక్ష్యసాధనలో సిద్ధి పొంది, వినూత్న కార్యక్రమాల సృష్టికర్తగా, పేరెన్నికగన్న బహుముఖ ప్రజ్ఞాశాలి ముద్దు రామ కృష్ణయ్య (1907 అక్టోబర్ 18 - 1985 అక్టోబర్ 21). ఆయన అవిభక్త కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన వెలసి, నిరంతర వేద ఘోషతో, యజ్ఞ యాగాది హోమ దూమాధులతో, సనాతన సంప్రదాయాలకు అనాదిగా నిలయమైన, మంథని గ్రామంలో, 1907 అక్టోబర్ 18న సాంప్రదాయ పేద కుటుంబాన జన్మించారు. సనాతన ఆచారాలను కాదని, మహా సముద్రాలు దాటి, ఖండాంతరాలలో తిరిగి, వేలాది మందికి క్రమశిక్షణాయుత, బాధ్యత పూర్ణమైన విద్య గురించి, పూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి, పూజ్య "పితాజీ" గా శిష్యకోటికి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహామనిషి రామకృష్ణయ్య. ఆంగ్ల విద్యను నేర్చుకోవడమే గొప్పనైన ఆ రోజుల్లో, జ్ఞాన సముపార్జన ధ్యేయంగా, కటిక దారిద్ర్యాన్ని మరిచి, ఉజ్వల విద్యారంగ భవిష్యత్తు కోసం పరితపించి, ఎన్నో బాలా రిష్టాలను ఎదుర్కొని, ఇంగ్లాండ్ వెళ్లి విద్యాభ్యాసం కోసం ఒక హోటల్ నౌకరుగా, చౌకీదారుగా పనిచేసిన కృషీవలుడు ఆయన. అనంతర కాలంలో తన ప్రతిభకు మెరుగులు దిద్దుకుని, పర భాష పై పట్టు సాధించి, ప్రతిష్టాత్మక "బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్" (బి. బి. సి) లో, న్యూస్ రీడర్ గా పని చేసిన ప్రతిభాశాలి. సిలోన్, బర్మా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, అమెరికాలోని పలు రాష్ట్రాలు, ఫ్రాన్స్, ఇటలీ, ఈజిప్ట్, అరేబియా, రష్యా" లాంటి దేశాలు పర్యటించి అక్కడి విద్యను, సంస్కృతి సభ్యత లను, సాంప్రదాయాలను, క్షుణ్ణంగా పరిశీలించి, అనుభవాలను జ్ఞాపకాలను మదిలో నింపుకున్న విజ్ఞాన ఖని ఆయన. అనంతర కాలంలో భారత దేశానికి తిరిగి వచ్చి విజయవాడ "ఆల్ ఇండియా రేడియో"లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి తన లక్ష్యం గమ్యం అది కాదని భావించి విద్యారంగాన్ని సమూలంగా మార్చాలని ఎంచి, ఆ రంగానికి సేవ చేయ కృత నిశ్చయుడు అయినారాయన. స్వీయ అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశానుసారం, నిజామాబాద్ జిల్లా విద్యాధికారిగా, తర్వాత వరంగల్ బీ.ఈ. డీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, పనిచేసి, రాష్ట్రంలో బహుళార్థ సాధక పాఠశాలల ప్రారంభించు, నూతన పథకం నేపథ్యంలో, నేటి జగిత్యాల జిల్లా కేంద్రంలో "మల్టీ పర్పస్" ( బహుళార్థసాధక ఉన్నత పాఠశాలల) ప్రిన్సిపల్ గా తానే స్వయంగా, కోరుకుని, 1958 - 59 విద్యా సంవత్సరంలో నియుక్తులు అయినారు. "ఓల్డ్ హై స్కూల్" గా నేడు చిర పరిచితమైన జగిత్యాల బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో ఆ రోజులలో "వందమంది ప్రజ్ఞా వంతులైన ఉపాధ్యాయ బృందానికి" మార్గ నిర్దేశం, "రెండు వేల మంది విద్యార్థులకు" విద్యా బోధన గరపడానికి అంకితభావంతో, చిత్తశుద్ధితో, సమయ పాలనతో, సాధికారత యుక్త, క్రణ శిక్షణతో పని చేశారంటే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. అరుదైన వ్యక్తిత్వం, హాస్య భరిత ప్రసంగం, నిస్వార్థం, మానవత్వం, సౌమ్య సామాన్య జీవితం, నిరాడంబరం, మూర్తీభవించిన ముద్దుగారే ఆయన ఆదర్శ జీవితం, ఎన్నో జీవితాలను ప్రభావితం చేసి, బంగారు బాటలో పయనింప చేసింది. 26 - 6 - 1965 వరకు పదవీ విరమణ చేసే సమయం వరకు, వందలాది మంది విద్యార్థులను తీర్చి దిద్ది, వారి అభిమానానికి పాత్రుడై, ప్రేమాభిమానాలతో "పితాజీ" అని పిలిపించుకున్న ముద్దు రామకృష్ణయ్య, విద్యా బోధనతో పాటు పాఠశాల రూపురేఖలను మార్చారు. "ఈత కొలను" నిర్మించి, అన్ని "తరగతి గదులలో", ఆనాడే "స్పీకర్ లను" అమర్చి, పెద్ద కంట్రోల్ పెట్టెలను తన గదిలో అమర్చి, అక్కడి నుండే అంటే తన చాంబర్ నుండి, "నేరుగా ప్రత్యేక విద్యార్థితో మాట్లాడే", ఆధునిక సాంకేతిక పోకడలు ఆనాడే ప్రవేశ పెట్టి ఆచరించిన, పితాజీ అమూల్య సేవలకు గుర్తింపుగా, జ్ఞాపకంగా, కృతజ్ఞతా పూర్వకంగా, రామకృష్ణయ్య "శత జయంతి వేడుకలను" ఘనంగా నిర్వహించారు. అదే స్ఫూర్తితో రామకృష్ణయ్య శిష్యుడైన, గత జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం విగ్రహ దాతగా, జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లో 2010 వ సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీ మంగళవారం "పితాజీ" "విగ్రహావిష్కరణ" గావించారు. రామకృష్ణయ్య ప్రియ శిష్యుడైన సూరజ్ శివ శంకర్ నిర్వహణలో, నాటి మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అధ్యక్షతన, జిల్లాకు చెందిన ఉన్నత విద్యాశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విగ్రహ ఆవిష్కర్తగా, జగిత్యాల ఎమ్మెల్యే ఎలగందుల రమణ, మాజీ మంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి, నాటి జగిత్యాల ఆర్. డి. ఓ అమయ్ కుమార్, కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్వర్ రాజు అదిగా ప్రముఖులు కార్యక్రమంలో భాగస్వాములై రామకృష్ణయ్యకు ఘన నివాళులు అర్పించారు, అరుదైన గౌరవం కల్పించారు.

**రామకిష్టయ్య సంగనభట్ల**
**9440595494**

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4(నినాదం) :** దేశీయంగా బంగారం ధర ఆల్టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 4) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 06, 980కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 060కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 07, 130కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 06, 980కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 98, 060కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లు స్వల్పంగా అటుఇటుగా ఉన్నాయి.

HINDUJA HOUSING FINANCE

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC100093, www.hindujahousingfinance.com

**అనుబంధం-IV-ఎ (రూల్ 8(6)తో నిబంధనలు చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) వారి రిజిస్టర్డ్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 ప్రాంతీయ కార్యాలయం: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 [illegible] వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా [illegible]

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | స్వాధీనం తేదీ | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేదీ |
| --- | --- | --- | --- | --- | --- |
| 1 | 1. శ్రీ ఇస్తరిగల్ల అశోక్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఇస్తరిగల్ల కవిత ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 9-115, [illegible] దుబ్బాక, తెలంగాణ, ఇండియా-502108 మరియు ఇంకా ఇక్కడ కూడా: 3-2-148, దుబ్బాక, సిద్దిపేట, [illegible] తెలంగాణ, ఇండియా-502108. | 24.12.2024 & రూ. 7,97,144/- (రూపాయలు ఏడు లక్షల తొంభై ఏడు వేల నూట నలభై నాలుగు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 15-04-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,41,855/- (రూపాయలు ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల యాభై ఐదు మాత్రమే) | రూ. 13,52,200/-<br>బయానా (ఇఎండి) రూ. 1,35,220/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట జిల్లా, దుబ్బాక టౌన్ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 13/^E లో 104.00 చ॥గ॥లు లేదా 86.95 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో గల ఆర్.సి.సి.గృహము ఇంటి నెం. 3-2-148 యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: ఇస్తరిగల్ల అశోక్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దొమ్మట నర్సయ్య ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA290, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ శీలసాగరం రమేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి శీలసాగరం అరుణ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-14, నంగునూరు మండలం, పాలమాకుల, సిద్దిపేట, తెలంగాణ, పిన్: 502375, పాలమాకుల, సిద్దిపేట, బస్ స్టేషన్ రోడ్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502375 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 9-41/1, పాలమాకుల, నంగునూరు, సిద్దిపేట, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502375 | 21.11.2024 & రూ. 9,87,666/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై ఆరు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 15-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 11,09,232/- (రూపాయలు పదకొండు లక్షల తొమ్మిది వేల రెండు వందల ముప్పై రెండు యాభై ఐదు మాత్రమే) | రూ. 12,74,400/-<br>బయానా (ఇఎండి) రూ. 1,27,440/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ సిద్దిపేట (అర్బన్), సబ్ జిల్లా అధికార పరిధి క్రింద, పాలమాకుల జిపి పరిధిలో, సిద్దిపేట జిల్లా, నంగునూర్ మం॥, పాలమాకుల గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 141.56 చ॥గ॥లు లేదా 118.35 చ॥మీ॥ల గల ఆర్‌సిసి రూఫ్ గృహము డోర్ నెం. 9-41/1 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సలీం ఖాళీ భూమి, పడమర: శీలసాగరం సంపత్ ఇల్లు, ఉత్తరం: శీలసాగరం బాలయ్య ఖాళీ భూమి, దక్షిణం: 14 అడుగుల వెడల్పు రోడ్డు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA023, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. శ్రీ పోతరాజు ముకుందం ...రుణగ్రహీత, 2. శ్రీమతి పోతరాజు రేణుక ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-00, చిన్నకోడూర్, సిద్దిపేట, సెమీఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502276. | 20.11.2024 & రూ. 7,99,917/- (రూపాయలు ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 18-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,15,543/- (రూపాయలు తొమ్మిది లక్షల పదిహేను వేల ఐదు వందల నలభై మూడు మాత్రమే) | రూ. 13,38,100/-<br>బయానా (ఇఎండి) రూ. 1,33,810/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్ఆర్ఓ సిద్దిపేట (రూరల్), సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ గ్రా॥ & మం॥ వద్ద 164 చ॥గ॥లు లేదా 137 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు 540 చ॥అ॥ల ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 13-59 (పాతది), ఇంటి నెం. 1-00 (కొత్తది) యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: బబ్బూరు ఎల్లవ్వ భర్త నర్సయ్య ఖాళీ ప్రదేశం, ఉత్తరం: బబ్బూరు మల్లవ్వ భర్త నర్సయ్య ఖాళీ ప్రదేశందక్షిణం: రోడ్డు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA144, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. శ్రీ లచ్చోల్ల కిష్టయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి లచ్చోల్ల లలిత ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 18-19-56/10/ఎ/10, ఆదర్శనగర్, సిద్దిపేట, హనుమాన్ టెంపుల్ దగ్గర, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103. | 27.11.2024 & రూ. 30,68,447/- (రూపాయలు ముప్పై లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఏడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 12-03-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 33,49,499/- (రూపాయలు ముప్పై మూడు లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే) | రూ. 38,12,300/-<br>బయానా (ఇఎండి) రూ. 3,81,230/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్ఆర్ఓ సిద్దిపేట పరిధిలో, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మున్సిపల్, సిద్దిపేట (గ్రా॥ & మం॥), ప్రశాంత్ నగర్ జిపి, సిద్దిపేట ఎల్ఓడి వద్ద సర్వే నెం. 1301లో మొత్తం ఏరియా 126.67 చ॥గ॥లు మరియు 105.90 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 720.0 చ॥అ॥లు లేదా 80.00 చ॥మీ॥లు మరియు మిగిలిన ఖాళీ ప్రదేశం ఏరియా 46.67 చ॥గ॥లు మరియు 39.02 చ॥మీ॥లు గల భవనము ఇంటి నెం. 18-19-56/10/ఎ/17/ఎ (పిటిఐ నెం. 1113030831) యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: 30-0" అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: లలిత ఇల్లు, తూర్పు: ఇతరుల ఖాళీ ప్రదేశం, పడమర: కొనుగోలు దారు ఖాళీ ప్రదేశం. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA178, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 5 | 1. శ్రీ కాటం కృష్ణ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కాటం లావణ్య ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 6-13, రాజగోపాల్‌పేట, నంగునో, సిద్దిపేట, సెమీఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502375. | 27.11.2024 & రూ. 10,07,328/- (రూపాయలు పది లక్షల ఏడు వేల మూడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 13-03-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,96,672/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల డెబ్బై రెండు మాత్రమే) | రూ. 29,55,900/-<br>బయానా (ఇఎండి) రూ. 2,95,590/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద సిద్దిపేట జిల్లా, నంగునూర్ మం॥, రాజగోపాల్‌పేట వద్ద 249.33 చ॥గ॥లు లేదా 208.46 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్‌సిసి గృమము డోర్ నెం. 6-13 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ భూమి, ఉత్తరం: కాటం కమలవ్వ ఇల్లు, దక్షిణం: కటాం రామచంద్రం ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA190, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 6 | 1. శ్రీ బండ బాలకిషన్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బండ రేణుక ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 12-20, ఇంద్రానగర్, జిపి ప్రశాంత్ నగర్, సిద్దిపేట 502103, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇం.నెం. 18-19-27/4/3/1, వార్డ్ నెం. 18, బ్లాక్ నెం. 9, సుభాష్ నగర్, సిద్దిపేట-502103, సుభాష్ నగర్, పాత బస్టాండ్ దగ్గర, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103. | 24/12/2024 & రూ. 9,98,128/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల నూట ఇరవై ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-04-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,97,582/- (రూపాయలు పది లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే) | రూ. 25,68,000/-<br>బయానా (ఇఎండి) రూ. 2,56,800/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, ప్రశాంత్ నగర్ పాత జి.పి., సిద్దిపేట, సుభాష్‌నగర్ రెసిడెన్షియల్ ఏరియా/కళ్ళకుంట కాలనీ వద్ద 134.34 చ॥గ॥లు లేదా 112.32 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 420 చ॥అ॥ల గల ఇంటి డోర్ నెం. 18-9-27/4/3/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ ప్రదేశం, ఉత్తరం: నాగభూషనం ఇల్లు, దక్షిణం: నాగరాజు ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA070, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 7 | 1. శ్రీ మల్లేష్ కె ...రుణగ్రహీత, 2. శ్రీమతి కొమ్ము యమున ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 19-13-38, వార్డు నెం. 19, బ్లాక్ నెం. 13, ఇందిరమ్మ కాలనీ, లింగారెడ్డి పల్లి పాత జిపి, సిద్దిపేట, ఎల్లమ్మ దేవాలయం దగ్గర, అర్బన్ సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103. | 20.11.2024 & రూ. 9,70,139/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై వేల నూట ముప్పై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,09,699/- (రూపాయలు పది లక్షల తొమ్మిది వేల ఆరు వందల తొంభై తొమ్మిది మాత్రమే) | రూ. 16,32,000/-<br>బయానా (ఇఎండి) రూ. 1,63,200/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట (అర్బన్) మం॥, సిద్దిపేట విలీన మున్సిపాలిటీ మరియు టౌన్, లింగారెడ్డి (పాత జిపి) వద్ద 60.00 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 360 చ॥అ॥లు గల ఆర్‌సిసి ఇంటి నెం. 19-13-38 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎ కుమార్ ఇల్లు, పడమర: 30 అడుగుల రోడ్డు, ఉత్తరం: మారోజు శ్రీనివాస్ ఇల్లు, దక్షిణం: కట్ట సత్యప్రకాష్ ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA118, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 8 | 1. శ్రీ బైతి సందీప్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బైతి భాగ్యమ్మ, 3. శ్రీ బైతి తిరుపతి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 5-9/1, రాఘవాపూర్, ఇంటి నెం. 5-9/1, రాఘవాపూర్, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502107 మరియు ఇక్కడ కూడా: ఇం.నెం. 7-79/1, రాఘవాపూర్, సిద్దిపేట, రాఘవాపూర్, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502107. | 24.12.2024 & రూ. 10,90,748/- (రూపాయలు పది లక్షల తొంభై వేల ఏడు వందల నలభై ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-04-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 11,35,464/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల అరవై నాలుగు మాత్రమే) | రూ. 18,12,600/-<br>బయానా (ఇఎండి) రూ. 1,81,260/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట జిల్లా, సిద్దిపేట (రూరల్) మం॥, రాఘవపూర్ గ్రా॥ వద్ద 210.00 చ॥గ॥లు లేదా 175.58 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములోని ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 7-79/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొల్పుల తిరుపతి ఇల్లు, పడమర: దారి & తుమ్మల రేణుక ఇల్లు, ఉత్తరం: తుమ్మల లక్ష్మి నర్సవ్వ ఖాళీ ప్రదేశం, దక్షిణం: రోడ్డు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA317, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 9 | 1. శ్రీ జట్టు అజయ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి జట్టు యాదవ్వ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-190, అనంతగిరి, ఎల్లంతకుంట, సిరిసిల్ల, 505402, అనంతగిరి, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 505402 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇం.నెం. 2-190, ప్లాట్ నెం. 737, సర్వే నెం. 489, అనంతగిరి, ఎల్లంతకుంట, సిరిసిల్ల, 505301, అనంతగిరి, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 505301. | 27.11.2024 & రూ. 10,13,214/- (రూపాయలు పది లక్షల పదమూడు వేల రెండు వందల పద్నాలుగు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 12-03-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 11,05,020/- (రూపాయలు పదకొండు లక్షల ఐదు వేల ఇరవై మాత్రమే) | రూ. 22,89,100/-<br>బయానా (ఇఎండి) రూ. 2,28,910/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** 190.00 చ॥గ॥లు లేదా 158.85 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణములోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 725.00 చ॥అ॥ల గృహము ఇంటి నెం. 18-4-155/55/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇల్లు మరియు బూర సరస్వతి ఖాళీ ప్రదేశం, పడమర: 18 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఎల్లం ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఎర్రోళ్ళ పద్మ ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA091, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 10 | 1. శ్రీ కొత్త నర్సింములు ...రుణగ్రహీత, 2. శ్రీమతి కొత్త కళావతి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి కొత్త అర్చన ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-3-53/1, అంబేద్కర్ నగర్, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103. | 22.11.2024 & రూ. 6,69,933/- (రూపాయలు ఆరు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై మూడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,00,768/- (రూపాయలు ఎనిమిది లక్షల ఏడు వందల అరవై ఎనిమిది మాత్రమే) | రూ. 11,64,800/-<br>బయానా (ఇఎండి) రూ. 1,16,480/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట (అర్బన్) అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, హరిజనవాడ గ్రా॥, మం॥ వద్ద 73.50 చ॥గ॥లు లేదా 61.45 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 361.00 చ॥అ॥ల ఆర్‌సిసి గృహము డోర్ నెం. 2-3-53/3/2, యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: గుంటి లక్ష్మి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: లచ్చవ్వ ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA174, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 11 | 1. శ్రీ వళ్ళల స్వామి ...రుణగ్రహీత, 2. శ్రీమతి వళ్ళల రాజేశ్వరి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-52, లక్ష్మినగర్, మిరుదొడ్డి, సిద్దిపేట 502108, సిద్దిపేట, బస్టాండ్ దగ్గర, సెమీఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502108. | 31-12-2024 & రూ. 38,76,868/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-04-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 41,83,952/- (రూపాయలు నలభై ఒక్క లక్ష ఎనభై మూడు వేల తొమ్మిది వందల యాభై రెండు మాత్రమే) | రూ. 45,07,800/-<br>బయానా (ఇఎండి) రూ. 4,50,780/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట (అర్బన్) మం॥, ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీ, పాత గ్రామ పంచాయతీ రంగధంపల్లి, మిట్టపల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 974, 975, 978 & 97లలో మొత్తం 1075.93 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 899.58 చ॥మీ॥లలో 44 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 14, 15, 16, 17, 18 & 19లలోని మొత్తం ఏరియా 1190 చ॥అ॥లు (కామన్ ఏరియా, కార్ & టూవీలర్ పార్కింగ్, బాల్కనీలు, కారిడార్లు, గోడ మందం, బోరుబావి, విద్యుత్ కనెక్షన్ & మోటారు, సంప్, మురుగునీటి లైన్లు, వాటర్ ట్యాంక్, లిఫ్ట్ వంటి సౌకర్యాలు) గల "గో గ్రీన్ అర్జవ్ రెసిడెన్సీ" నందు మొదటి అంతస్తు (డెవలపర్ వాటా)లోని 2బిహెచ్‌కె ఫ్లాట్ నెం. 102 (పడమటి వైపు) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్ & డక్ట్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 7'-6" కారిడార్ & స్టెయిర్‌కేస్. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA055, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 12 | 1. శ్రీ బత్తుల భాస్కర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బత్తుల రూపశ్రీ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 18-4-155/55/3, ప్రశాంత్ నగర్, హరీష్‌రావ్ నగర్, సిద్దిపేట 502103, సిద్దిపేట, హనుమాన్ గుడి దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103. | 21.11.2024 & రూ. 16,64,170/- (రూపాయలు పదహారు లక్షల అరవై నాలుగు వేల నూట డెబ్బై మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 18,84,790/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల తొంభై మాత్రమే) | రూ. 33,81,300/-<br>బయానా (ఇఎండి) రూ. 3,38,130/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** 190.00 చ॥గ॥లు లేదా 158.85 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణములోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 725.00 చ॥అ॥లు గల గృహము ఇంటి నెం. 18-4-155/55/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బూర సరస్వతి యొక్క ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, పడమర: 18 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఎల్లం ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఎర్రోళ్ళ పద్మ ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA016, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 13 | 1. శ్రీ దర్శనం కంక చంద్రం ...రుణగ్రహీత, 2. శ్రీమతి దర్శనం రేణుక ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-33, పెద్ద కోడూరు, చిన్నకోడూరు, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502276 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-90/2, పెద్దకోడూర్, సిద్దిపేట, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502276. | 22.11.2024 & రూ. 6,20,290/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై వేల రెండు వందల తొంభై మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 6,93,245/- (రూపాయలు ఆరు లక్షల తొంభై మూడు వేల రెండు వందల నలభై ఐదు మాత్రమే) | రూ. 10,19,100/-<br>బయానా (ఇఎండి) రూ. 1,01,910/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేటమరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట (రూరల్) అధికారిపరిధి క్రింద, చిన్నకోడూర్ మం॥, పెద్దకోడూర్ గ్రా॥ వద్ద 1080.00 చ॥గ॥లు లేదా 90.29 చ॥మీ॥ల (ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 380.00 చ॥అ॥లు) భూమి విస్తీర్ణము గల ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 2-90/2 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: దబ్బేట ఎల్లయ్య ఇల్లు, ఉత్తరం: దర్శనం పోచయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణం: దర్శనం లింగయ్య ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA260, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 14 | 1. శ్రీ పోతుల రాములు ...రుణగ్రహీత, 2. కుమారి పోతుల భవాని ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-105/1, వడ్డెర కాలనీ, ప్రశాంత్‌నగర్, సిద్దిపేట, తెలంగాణ - 502103, అర్బన్ సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103. | 20.11.2024 & రూ. 14,93,412/- (రూపాయలు పద్నాలుగు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల పన్నెండు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 16,22,328/- (రూపాయలు పదహారు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | రూ. 28,56,000/-<br>బయానా (ఇఎండి) రూ. 2,85,600/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్ఆర్ఓ సిద్దిపేట పరిధిలో, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మున్సిపాలిటీ, సిద్దిపేట (గ్రా॥ & మం॥), జిపి ప్రశాంత్ నగర్, ఎల్ఓడి సిద్దిపేట వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణము 125.25 చ॥గ॥లు మరియు 104.72 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 644.00 చ॥అ॥లు లేదా 71.55 చ॥గ॥లు లేదా 59.82 చ॥మీ॥లు మరియు మిగిలిన ఖాళీ ప్రదేశం ఏరియా 53.70 చ॥గ॥లు మరియు 44.89 చ॥మీ॥లు గల భవనము పాత ఇంటి నెం. 1-105/1, కొత్త ఇంటి నెం. 18-1-105/1 (పిటిఐ నెం. 1113016643) యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: దాత ఇల్లు, పడమర: 30-0" అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: దాండ్ల మల్లయ్య మరియు వల్లెపు నర్సయ్య ఇల్లు, దక్షిణం: పోతుల మల్లేశం ఇల్లు. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA217, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 15 | 1. శ్రీ శ్రీనివాస్ సందుపట్ల ...రుణగ్రహీత, 2. శ్రీ దేవరాజు సందుపట్ల, 3. శ్రీ రాజేశ్వర్ సందుపట్ల ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 9-43, శ్రీ రాంనగర్ కాలనీ, ఉప్పల్ డిపో, పీర్జాదిగూడ, కె వి రంగారెడ్డి, తెలంగాణ-500098. | 04.11.2024 & రూ. 14,64,445/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై నాలుగు వేల నాలుగు వందల నలభై ఐదు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-05-2025<br>10-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 15,40,252/- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేల రెండు వందల యాభై రెండు మాత్రమే) | రూ. 20,79,000/-<br>బయానా (ఇఎండి) రూ. 2,07,900/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ప్రస్తుతం జగిత్యాల జిల్లా, ఇంతకుముందు కరీంనగర్ జిల్లా క్రింద, ఇబ్రహీంపట్నం గ్రా॥ మరియు పంచాయతీ వద్ద 158.7 చ॥గ॥ల విస్తీర్ణముతో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 949.87 చ॥అ॥లు గల ఇంటి నెం. 8-5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పాలెపు రాజా రెడ్డి కి చెందిన ఇల్లు, పడమర: గంగారం కు చెందిన ఇల్లు మరియు 10 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఆర్ సంజయ్ కు చెందిన ఖాళీ స్థలం. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPHDBSCDBA069, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 16 | 1. శ్రీమతి మహమ్మద్ రజియ ...రుణగ్రహీత, 2. శ్రీ మహమ్మద్ గఫూర్ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-16, రావురుకుల, సిద్దిపేట, బస్టాండ్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502107. మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-23/సి/1, మాచాపూర్, చిన్నకోడూర్, సిద్దిపేట్, 502107, సిద్దిపేట్, బస్టాండ్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502107. | 21.11.2024 & రూ. 7,09,743/- (రూపాయలు ఏడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల నలభై మూడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 14-02-2025<br>25-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,25,795/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఐదు మాత్రమే) | రూ. 14,76,400/-<br>బయానా (ఇఎండి) రూ. 1,47,640/- | 25.09.2025<br>బయానా చివరి తేది 08-అక్టోబర్-2025న సా. 05.00 గం॥ల వరకు<br>ఇ-వేలం తేదీ/సమయం: 10-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట (రూరల్) అధికార పరిధి క్రింద, సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు మం॥, మచ్చపూర్ (గ్రా॥) & గ్రామ పంచాయతీ వద్ద 200.00 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 550.00 చ॥అ॥లు గల భూమి మరియు ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 1-23/సి/1 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: పున్నం పోచయ్య ఖాళీ ప్రదేశం, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: బండోజు కుమార స్వామి ఇల్లు, దక్షిణం: మీసం మల్లయ్య ఖాళీ ప్రదేశం. | | | | |
| | **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLSDPHA114, డి) IFSC Code: HDFC0004989. | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)**ను సంప్రదించవచ్చు. **మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com,** 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా **"హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరుతో **08-అక్టోబర్-2025** లేదా అంతకు ముందు చెల్లించాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, **అధీకృత అధికారి,** హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్, ప్రాంతీయ కార్యాలయం: **"హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001**అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో **08-అక్టోబర్-2025న మ. 03.00 గం॥లోగా** సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. 9. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ ఇ ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్**కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 10. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10' నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 11. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, శ్రీ శంకర్, హిందూజ హౌసింగ్ లిమిటెడ్, **ప్రాంతీయ కార్యాలయం: 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001** మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికెట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నుల/చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి, శ్రీ కె. శంకర్, మొబైల్ నెం. 9676399441&9704128567ను సంప్రదించవలెను. 25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: కరీంనగర్, తేది: **05.09.2025** — సం/- అధీకృత అధికారి (శ్రీ కె. శంకర్) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.


## ‘టోటల్ “టాలస్’ రీప్లేస్మెంట్’ సర్జరీని
# విజయవంతంగా నిర్వహించిన ‘యశోద’

‘చీలమండ మార్పిడి’ శస్త్రచికిత్సతో వ్యాపారికి సరికొత్త జీవితం





హైదరాబాద్, (నినాదం): తెలుగు రాష్ట్రాల వైద్య చరిత్రలో ఇప్పటికే ఎన్నో అత్యాధునికమైన, ప్రపంచస్థాయి వైద్య విధానాలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్స్, ఇప్పుడు యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలోని ఆర్థోపెడిక్ విభాగం సీనియర్ సర్జన్ డాక్టర్. సునీల్ దాచేపల్లి నేతృత్వంలో తెలుగురాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా 3డి ప్రింటెడ్ టైటానియం 'టోటల్ "టాలస్" రీప్లేస్మెంట్' సర్జరీని విజయవంతంగా నిర్వహించింది. ప్రమాదవశాత్తు చీలమండ గాయంతో చీలమండ ఎముకకు రక్త ప్రసరణ కోల్పోయి, క్రమంగా చీలమండ ఎముక కుళ్ళిపోయి, తీవ్రమైన నొప్పితో నడవలేని స్థితిలో బాధపడుతున్న ఒక వ్యక్తికి యశోద హాస్పిటల్స్‌లో అధునాతన ఇమేజింగ్ ఖచ్చితమైన 3డికొలతల సాంకేతికతను ఉపయోగించి కస్టమ్-మేడ్ 3డి ప్రింటెడ్ టైటానియం టాలస్ ఎముకను రూపొందించి విజయవంతంగా అమర్చడం జరిగింది. సోమాజిగూడ యశోద హాస్పిటల్స్, సీనియర్ ఆర్థోపెడిక్ & రోబోటిక్ సర్జన్, డాక్టర్. సునీల్ దాచేపల్లి వివరాలు తెలియజేస్తూ... కరీంనగర్ జిల్లాకు చెందిన 38 ఏళ్ల పంకజ్ గత సంవత్సరం తన ఆటోమొబైల్ షాప్‌లో ప్రమాదవశాత్తు జారిపడటంతో తన కుడి కాలు చీలమండకు తీవ్ర గాయం అయింది. అప్పటినుండి క్రమంగా చీలమండ ఎముక (టాలస్)కు రక్త ప్రసరణ కోల్పోయి (అవాస్కులర్ నెక్రోసిస్) అని పిలువబడే విషమపరిస్థితి చేరుకొని, క్రమంగా చీలమండ ఎముక (టాలస్) కుళ్ళిపోవడంతో గత నెలలో తీవ్రమైన నొప్పి, నడవలేని స్థితిలో మా వద్దకు వచ్చిన పంకజ్ ను పరీక్షించి, రోగి యొక్క వయస్సు , చురుకైన జీవనశైలిని దృష్టిలో ఉంచుకుని మా శస్త్రచికిత్స వైద్య బృందం, అధునాతన పరిష్కారం అయిన "కస్టమ్-మేడ్ 3డి ప్రింటెడ్ టైటానియం టాలస్ ఎముకను రూపొందించడం" అనే అత్యాధునిక వైద్యప్రక్రియను ఎంచుకుంది. ఈ దేశాలు ఇంప్లాంట్లలో మన్నికైన లోహం అయిన టైటానియంతో అత్యాధునిక 3డికొలతల సహాయంతో కస్టమ్-మేడ్ 3డి ప్రింటెడ్ టైటానియం కొత్త టాలస్ ఎముకను రూపొందించడం జరిగింది. అలా రూపొందించిన కస్టమ్-మేడ్ 3డిప్రింటెడ్ టైటానియం కొత్త టాలస్ ఎముకను కొన్ని వారాల క్రితం నిర్వహించిన శస్త్రచికిత్సలో విజయవంతంగా పంకజ్ కు చీలమండ మార్పిడి శస్త్రచికిత్స ద్వారా అమర్చడం జరిగిందని డాక్టర్. సునీల్ దాచేపల్లి తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ... తొలిసారిగా తెలుగురాష్ట్రాల్లో విజయవంతమైన అత్యాధునిక "చీలమండ మార్పిడి" శస్త్రచికిత్సతో 38 ఏళ్ల తెలంగాణ వ్యాపారికి సరికొత్త జీవితం ఇవ్వడం యశోద హాస్పిటల్స్ గ్రూప్‌కు గర్వకారణం. వైద్య రంగంలో అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక వైద్య విజ్ఞానం, సాంకేతికత మనిషి జీవితంలో ఎలా సహాయపడిందో పంకజ్ కేస్ స్టడీ ఒక గొప్ప ఉదాహరణ అని డాక్టర్. పవన్ గోరుకంటి అన్నారు. ఆర్థోపెడిక్ వైద్య రంగంలో ఇలాంటి మైలురాయిని సాధించడం తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొట్టమొదటిదని అందుకు డాక్టర్. సునీల్ దాచేపల్లి , అతని టీం డాక్టర్లు అయిన డాక్టర్. లోకేష్ గుప్త, డాక్టర్. శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్. వినయ్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రోగులకు సార్వత్రికమైన ఉత్తమమైన ఫలితాలను, అత్యాధునిక వైద్య సాంకేతికతలను ,అధునాతన చికిత్స ఎంపికలను అందించడానికి యశోద హాస్పిటల్స్ ఎల్లప్పుడూ నిరంతరం కృషి చేస్తుందని డాక్టర్. పవన్ గోరుకంటి తెలియజేశారు.

# చందానగర్ కిడ్జీ స్కూల్‌కి అవార్డులు



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : శేరిలింగంపల్లి మండలం చందానగర్ అర్జున్‌రెడ్డి కాలనీలోని కిడ్జీ స్కూల్‌కి ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించాయి. మాదాపూర్‌లో బుధవారం జరిగిన రెక్కగ్నిట్ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో కిడ్జీ స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి జూహా జెజ్జానికి "బెస్ట్ టీచర్ అవార్డు" ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కిడ్జీ స్కూల్ ఉపాధ్యాయులు పవని, సునీల రెడ్డి లకు "బెస్ట్ టీచర్ అవార్డు" అందుకున్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం జూహా జెజ్జానీ మాట్లాడుతూ "ఈ అవార్డు మా మీద మరింత బాధ్యతను మోపింది. చిన్నారులకు నాణ్యమైన విద్య, విలువలతో కూడిన బోధన అందించడంలో మా స్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. ఈ గుర్తింపు మాకు మరింత ప్రోత్సాహాన్ని అందించింది" అని తెలిపారు. కిడ్జీ స్కూల్ తరపున ఉపాధ్యాయులు పవని, సునీల రెడ్డి కూడా తమ అవార్డులు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం మరింత కృషి చేస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, విద్యావేత్తలు, పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పీఏసీ చైర్మన్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ కాలనీలో గల బెరాకా ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్, ప్రతిమ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెరాకా ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్, ప్రతిమ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఇక్కడ పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు, స్త్రీల వైద్యులు, చిన్న పిల్లల వైద్యులు, ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, పల్మనాలజిస్ట్, ఇఎన్టీ వైద్యుల పాల్గొని ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం అభినందనీయమని అన్నారు. ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అనంతరం దాదాపుగా, పాస్టర్లు శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈసీజీ, ఇఎన్టి, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అవసరమైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా గణేష్, పోచయ్య గౌడ్, గోవింద్, లింగం, సుధాకర్, పాస్టర్లు యేసు పాదం, హార్టిక్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అన్నదాన కార్యక్రమాలు

**పాల్గొన్న మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 4(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని ఆయా డివిజన్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి సందర్భంగా ఐడీయాలోని మండపాల దగ్గర నిరాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో డాక్టర్ యుగంధర్ పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలోఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగడ్డ హనుమంతరావు,ఆసిఫ్, వాసు,నల్ల సతీష్ ,అన్నదానం ధాతలు పాలకుర్తి నాగేశ్వరరావు,మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు అంజిరెడ్డి, కిరణ్, పాలకుర్తి కృష్ణ, నాగరాజు, శివ, కవిత, సింధు,పాపారావు, నాగలక్ష్మి, వంశీ, ఉపేందర్, సతీష్, సుధాకర్, బాలకృష్ణ,జె.ఉపేందర్,పద్మ,సంపత్,చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత సస్పెండ్ బిఆర్ఎస్‌కి ఎలాంటి నష్టం లేదు

**కట్టా కృష్ణార్జున రావు బిఆర్ఎస్ జిల్లా నాయకులు**



**వైరా, సెప్టెంబర్ 4 (నినాదం):** కవిత సస్పెండ్ తో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు పేర్కొన్నారు. కవిత సస్పెన్షన్ పై కట్ట కృష్ణార్జున రావు స్పందించారు.కొంతమంది డైరెక్షన్లో కవిత ఆరోపణలు చేస్తూ వస్తోంద న్నారు. కవిత వెనుక ఎవరెవరు ఉన్నారో ప్రజ లందరికీ అర్థం అవుతోందన్నారు. కేసీఆర్ కు రక్త సంబంధీకులైనా,పార్టీ నాయకులైనా ఎవ రైనా ఒక్కటేనని పార్టీకి వ్యతిరేకంగా లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకోవడం సమర్థనీయమేనని అన్నారు. మరోసారి కేసీఆర్ సీఎం కావాలని రాష్ట్రంలోని ప్రజలు భావిస్తున్న తరుణంలో కవిత వ్యాఖ్యలు సరైనవికాదన్నారు. ఇరవై నెలలుగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై హరీష్ రావు, కేటీఆర్ పోరాడుతున్నారన్నారు. అలాంటివారిపై కవిత విమర్శలుచేయడం సరికాదు అని కట్టా కృష్ణార్జునరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## యోగలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అంబయ్య**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 4 (నినాదం) :** విద్యార్థులు చదువుతోపాటు యోగాలో రాణిస్తే ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుం దని జయప్రకాష్ నగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అంబయ్య, ఫిజి కల్ డైరెక్టర్ షంషీర్ అలీ లు అన్నారు. జెపి నగర్ గురు కుల పాఠశాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులు గత నెల 28న జిల్లా కేంద్రంలో జరిగిన యోగ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఈనెల 5,6,తేదీల్లో నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొనడం జరుగుతుందని గురువారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ షంషీర్అలీ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఇంటర్ చదువుతున్న విద్యార్థి అఖిల్,10వ తరగతి విద్యార్థులు బాలు,సాగర్, శివతేజ,9వ తరగతి విద్యార్థులు సాయికిరణ్ సునీల్,8వ తరగతి విద్యార్థులు చరణ్,సృజన్, శివ,7వ తరగతి విద్యార్థులు శివాజీ,చందర్ లను ఉప ప్రధానాచార్యులు బాలీశ్వరయ్య,జెవిపి ఇంద్రారెడ్డి,పిఈటి చంద్రిక లతో పాటు తదితరులు అభినందించారు.

## నిధులు మంజూరు చేయండి..

**కేంద్ర మంత్రుని కలిసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, సెప్టెంబర్ 04(నినాదం):** గ్రామీణ ప్రాంతంలో ఉన్న శివారు తండాల్లో మౌలిక వత్తులు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్ర మంత్రులుకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని ని మంత్రి తుమ్మల కలవడం జరిగింది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 110 కోట్ల రూపాయల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 8న కల్వకుర్తిలో ఉచిత గుండె పరీక్ష శిబిరం

కల్వకుర్తి, సెప్టెంబర్ 04 (నినాదం) : కల్వకుర్తి పట్టణంలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డి ప్రశాంత్ నర్సింగ్ హోమ్ నందు హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ఈనెల 8న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ లయన్స్ పసుల వెంకట్ రెడ్డి,కో చైర్మన్ లయన్స్ సంపత్ కుమార్ లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. లయన్స్ దయాగ్నొస్టిక్ సెంటర్ కల్వకుర్తి నందు (సిబిపి, ఎల్‌ఎఫ్‌టి ప్రొఫైల్, కిడ్నీ, లివర్, థైరాయిడ్, ఆర్సిస ప్రొఫైల్,ఎల్‌ఎఫ్‌టి హెచ్బిఎ1సి) పరీక్షలు క్యాంపు సందర్భంగా కేవలం 500/- రూపాయలకు చేయడం జరుగుతుందని ఈ పరీక్షలు అవసరం ఉన్నవారు 5,6 తేదీల్లో ఉదయం 7 గంటల వరకు పరీక్షలకు రక్త సేకరణ తీసుకోవడం జరుగుతుందని లయన్స్ సంపత్ కుమార్ తెలిపారు.ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కల్వకుర్తి పట్టణంతో పాటు చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## రూ.లక్ష వేలం పలికిన గణపతి లడ్డు



**దమ్మపేట, సెప్టెంబర్ 4(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో కొత్త రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి ఉత్సవాల చివరి రోజున మహా అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి లడ్డు వేలం పాటను నిర్వహించగా బాల వెంకటేశ్వరరావు, బాల ముకుందం, బాల శ్రీనివాసరావు, బాల రవిలు 1,00,000 (లక్ష రూపాయలకు) పాట పాడి విఘ్నేశ్వర స్వామి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఇదేవిధంగా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని, అనేక మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొత్స సత్యనారాయణ, దొడ్డా సత్యనారాయణ, దొడ్డా భాస్కరరావు, బాల శ్రీనివాసరావు, దొడ్డా రమేష్, గణేష్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాలలతో నాణ్యమైన విద్య లక్ష్యం







**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారం**

**ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**52 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబర్ 4 ( నినాదం):** నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్‌లో నిర్వహిం చిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యేలు, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాస్థాయికి ఎంపికైన 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమొంటో, శాలువా, పూలమాలతో సత్కరిం చారు. ఉపాధ్యాయవృత్తి నుంచి వచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తారని, మంత్రి జూపల్లి ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మా నించుకుంటున్నామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని భావించి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు తరగతి గదులు, ఫర్నిచర్, పాఠ్య పుస్తకాలు వంటి మౌలిక వనరుల సరఫరాతో పాటు, పోషకాహారంతో కూడిన మెరుగైన భోజన సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది, సమాజ నిర్మాణానికి పునాది వేసే వృత్తి అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దడంలో, అతని వ్యక్తిత్వ వికాసంలో, సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని ఆయన అన్నారు. శాసనమండలి సభ్యులు కుచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. తాము నేటి ఈ స్థాయికి రావడానికి కారణం ప్రభుత్వ పాఠశాలల్లో పొందిన మౌలిక విద్యేనని గుర్తు చేశారు. ఆ కాలంలో తాము సాధారణ వాతావరణంలో చదువుకున్నప్పటికీ, ఉపాధ్యాయుల అంకితభావం, కృషి, మరియు విద్యా పట్ల ఉన్న నిబద్ధత వల్లే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకున్నామన్నారు.

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ....** దేశ అభివృద్ధి తరగతి గది నుంచే ప్రారంభమవుతుందని నమ్మిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాశాఖ పారదర్శకంగా పనిచేస్తోందని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ఎన్నడూ లేని విధంగా పారదర్శకంగా నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.... ప్రతి పిల్లవాడికి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పిస్తూ మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి చెందినవారని, విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాజకీయాల్లో సీనియర్ నేత మంత్రి జూపల్లి కృష్ణారావు అనుభవాన్ని ప్రస్తావిస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో తాము ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం తన పదవిని త్యాగం చేసి ప్రజల కలలను నెరవేర్చడానికి కృషి చేసిన ఆయనలాంటి నాయకులను ఆదరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మంచితనం వల్లే ప్రజల మన్ననలు పొందారని, ఆయన కుమారుడు కూడా ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది. ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వం వల్లనే నేను నేటి ఈ స్థాయికి ఎదిగాను అని అన్నారు. తన పాఠశాల రోజుల్ని ఈ సందర్భంగా స్మరించుకున్న ఆయన, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయుల సమర్పణ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను అత్యంత ఘనంగా మెమొంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషి, వారి సేవలను గౌరవిస్తూ ఘన సన్మానాలు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**శ్రీవిద్య కాలేజీ విద్యార్థుల అవగాహన సదస్సులో డిఎస్పి**



**మణుగూరు సెప్టెంబర్ 4 (నినాదం):** ఇటీవల సమా జంలో పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ సైబర్ మోసాలు పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండా లని లేదంటే ప్రమా దంలో పడే అవకాశం ఉంటుం దని స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి గురువారం స్థానిక శ్రీవిద్య కాలేజీ లో జరిగిన విద్యార్థుల అవగా హన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగిం చారు. నేర ప్రవృత్తి సైబర్ క్రైమ్ సైబర్ మోసాలు ఇంటర్నెట్ మోసాలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆ మోసాలను సమర్థవంతంగా ఎదుర్కొ నేందుకు విద్యార్థులేముందు ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. మోసపూరిత ఫోన్ కాల్స్ మోసపూ రిత ఇంటర్నెట్ కాల్స్ సైబర్ మోసాలు లాంటివి నిరోధించేందుకు పోలీస్‌శాఖలో ప్రత్యేక నిఘా సం స్థను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి రవీం ద్రారెడ్డి పేర్కొన్నారు. ఎవరైనా సమాజంలో సైబర్ క్రైమ్ గాని సైబర్ మోసాల్లో పడినప్పుడు బ్యాంకు లావాదేవీలు డబ్బులు పోగొట్టుకోవడం నష్టపోవటం లాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 19 30 నెంబర్‌కి కాల్‌చేసి సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు.సైబర్ క్రైమ్‌కి పాల్పడే వ్యక్తులు వారు ఎక్కడి నుంచో రాలేదని ఉన్నత చదువులుఅభ్యసించే సైబర్‌క్రైమ్ పట్ల ఆకర్షి తులై ఈజీగా డబ్బులు సంపాదించే ఆలోచనతో ఈ సైబర్ క్రైమ్ పట్ల ఆకర్షితులు అవుతు న్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ పాల్పడే నిందితులు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి సైబర్ క్రైమ్ పేరుతో అమాయకులను దోచు కోవటం లాంటి సంఘ విద్రోహక శక్తులు సమాజంలో పుట్టకొక్కుల్లాగా పుట్టు కొస్తున్నారని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతలు సైబర్‌క్రైమ్ లాంటివి అదుపు చేసేం దుకు యువకులైన విద్యార్థులు ముం దుండా లని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నాగబాబు కాలేజీ ప్రధానోపాధ్యా యులు లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న ప్రైవేటు వ్యక్తులు



**వైరా సెప్టెంబర్ 4 (నినాదం):** వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఐబి గెస్ట్ హౌస్ వెనుక ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించిన కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు పరిశీలించి ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాల్లో తహసిల్దార్ శ్రీనివాసరావు ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేశారు. వైరా మున్సిపాలిటీ ఐదో వార్డులో ఇరిగేషన్ శాఖ ఆధీనంలో 98 సర్వే నెంబర్లో 14 ఎకరాల భూమి కలిగి ఉన్నది. అట్టి భూమిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇరిగేషన్ శాఖ కార్యాలయం, ఆర్ అండ్ బి, మున్సిపల్ పలు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించారు. కొంత భాగం గుట్ట ఉండటంతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కొన్ని స్థలాలను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అట్టి భూముల్లో ఇటీవల కాలంలో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తుండగా రెవెన్యూ శాఖ సిబ్బంది పనులను నిలిపివేశారు. దీంతో రెవెన్యూ శాఖ అధికారులు సర్వే చేయించి ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా విషయంలో బోర్డులను ఏర్పాటు చేశారు. తాసిల్దార్ వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా భోగ రాజశేఖర్



పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 05.09.2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,


# డిఎస్సీలో 16వేలకు పైగా పోస్టుల భర్తీ

**మంత్రులకు అల్పాహార విందులో లోకేశ్**

**జిల్లాలో వైకాపా విమర్శలను తిప్పికొట్టాలని పిలుపు**



**అమరావతి,సెప్టెంబర్4(నినాదం):** డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని అల్పాహార విందు సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ బాధ్యతారాహిత్యం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని సమస్యలు వార్డుల్లో పర్యటన కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ లు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గాల పర్యటనపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు లోకేష్. జిల్లాలో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు పన్నే కుతంత్రాలను దీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ సూచించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి చెల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు దారుణమని మంత్రులు గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్ కు ఉన్న విభేదాలతో ఎక్కడ ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటున్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రులు చర్చ జరిగినట్లు సమాచారం. ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబులను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన పన్ను విధానం ఒక నిర్ణయాత్మక వృద్ధి ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక మైలురాయి అని సూచిస్తోందని తెలిపారు. ఈ దూరదృష్టితో సంస్కరణలను చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్సిళ్లు, పేపర్లు వంటి వాటిపై జీరో జీఎస్టీ, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపుపై విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు.

# జిఎస్టీ స్లాబ్‌ల తగ్గింపు

**-సంస్కరణలను స్వాగతించిన బాబు, పవన్**

**అమరావతి,సెప్టెంబర్ 4(నినాదం):** జీఎస్టీ స్లాబులు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పుకొచ్చారు. జీఎస్టీ స్లాబ్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలు ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలు ముందుకు తీసుకువెళ్ళిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణ ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటుందని వెల్లడించారు. పేదల భవిష్యత్తు మరింత వృద్ధి చెందుతున్న తీరు ప్రత్యేకంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

# మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్

**అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు**
**పట్టించుకోని పాలకులు అధికారులు**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఫ్లోరైడ్ బారిన పడకూడదని త్రాగడానికి మంచినీరు అందించాలనే గొప్ప సంక ల్పంతో మిషన్ భగీరథ మంచినీటి పథకం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. ఈ మంచి నీటి పథకంతో మారుమూల గ్రామాలకు కూడా ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం లభిస్తుంది.నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మిషిన్ భగీరథ మంచినీటి పథకానికి అధికారులు మంగళం పాడారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 15.16.17. వార్డులలో మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ వాటర్ వస్తున్నాయి. అంటూ ఆయ వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నో రోజులుగా ఇదే నీటిని తాగుతున్న వార్డులలోని ప్రజలు అనారోగ్యం. పాలవుతున్నామని పలుమార్లు ఈ విషయాన్ని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో మిషన్ భగీరథ మంచినీరు బాగానే ఉంది కానీ ఎక్కడో కలుషితమవుతుంది అంటూ దాటావేసే ధోరణి అవలంబిస్తున్నారు. ఈ నీటిని తాగిన ప్రజల పళ్ళు పచ్చగా మారడం ఒళ్ళు నొప్పులు జ్వరంతో ఆసుపత్రుల పాలు అవుతున్నామని దీంతో మేం జిల్లా కేంద్రంలో ఉన్నామా లేక అడవిలో ఉన్నామా అంటూ ఆయా వార్డుల ప్రజలు ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిపుణుల సూచన ప్రకారం తాగునీటిలో లీటరుకు 200 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువ ఫ్లోరైడ్ ఉంటే అది ఆరోగ్యానికి హానికరం అయితే కొన్ని వార్డులలో ఫ్లోరైడ్ స్థాయిలో 600 నుంచి 800 వరకు కనిపించడంతో ఆందోళన కలిగిస్తుంది.అని పలువురు పట్టణవాసులు చెపుతున్నారు. నీటికి వింత రుచి వాసన రావడం తాగడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పైగా పిల్లలు వృద్దుల్లో కడుపునొప్పి చర్మ వ్యాధులు పెరుగుతున్నాయని అంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కురుస్తున్న భారీ వర్షాలకు మంచి నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారు లు మంచినీటి ట్యాంకుల పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు మంచినీరు కలు షితం కాకుండా చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి మంచి నీరు సరఫరా చేయాలని ఆదేశం చినప్పటికీ కింది స్థాయి అధికా రులు కలెక్టర్ ఆదేశాలు పాటించడం లేదని. ప్రజలు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. పట్టణ మరియు గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చే మిషన్ భగీరథ నీటి నాణ్యత పై మరింత పర్యవేక్షణ అవసరమని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం...** పలుమార్లు మున్సిపల్ అధికారులకు మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ వస్తుంది నీటిలో వింత రుచి వాసనలు వస్తున్నాయని చెప్పిన మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిద్రమత్తును వీడి మంచినీటి శుద్ధి కేంద్రాలలో సాంకేతిక లోపాలను గుర్తించి శుద్ధమైనమంచినీటిని అందించాలని పలు వార్డుల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**నిపుణుల హెచ్చరిక..** ఫ్లోరైడ్ అధికంగా కలిసిన నీటిని నిరంతరం ప్రజలు తాగితే దీర్ఘకాలికంగా కెలిటల్ ఫ్లోరోసిస్ అనే ప్రమాదకరమైన వ్యాధి వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.





**మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 11 నీటి ట్యాంకులు ఉన్నాయి. అందులో.. ఏడు లక్షల లీటర్ల కెపాసిటీ ట్యాంకు ఒకటి 5 లక్షల లీటర్ల కెపాసిటీ గల ట్యాంకులు రెండు 60 వేల లీటర్ల ట్యాంక్ కెపాసిటీ గల ఎనిమిది మంచినీటి ట్యాంకులు ఉన్నాయి. అందులో ఐదు మంచినీటి ట్యాంక ర్లను శుభ్రం చేశాము మిగతావి చేస్తు న్నాము. మిషన్ భగీ రథ మంచినీటి పైపు కనెక్షన్లకు బోరు నీరు పైపు కనెక్షన్స్ ఎక్కడ ఇవ్వలేదు ఫ్లోరైడ్ వాటర్ ఏ ఏ వార్డులలో వస్తుందో పర్యవేక్షణ చేస్తాం. సిబ్బందికొరత ఎక్కువే ఉంది కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో భాగం గా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ మంచినీటి కోసం 36 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఆరు ట్యాంకులు 25 కిలోమీటర్ల పైపులైనుకు 36 కోట్లతో ఎస్టిమేషన్ వేసి ఇంజనీర్లు ఇచ్చారు. అమృత్ నిధులు 36 కోట్లతో కొల్లాపూర్ క్రాస్ రోడ్డు నుండి వెలమ ఫంక్షన్ హాల్ వరకు ఆరు మంచినీటి ట్యాంకులు గుడిపల్లి నీటి శుద్ధి కేంద్రం నుండి 25 కిలోమీటర్ల పైప్ లైన్ ఆరు నెలల్లో పూర్తి చేసి నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో మంచినీటిలో సమస్య లేకుండా చూస్తాం.



మిషన్ భగీరథ మంచినీరు గతంలో దాదాపు 20 30 బిందెలు వస్తుండే ఇప్పుడు కేవలం నాలుగు ఐదు బిందువులు మాత్రమే వస్తున్నాయి బయట మంచినీరు కొనాలంటే ఒక బిందుకు 20 నుండి 25 రూపా యలు అడుగుతున్నారు. 8 మంది ఉన్న మా కుటుంబంలో డబ్బులు పెట్టి నీరుకొనే స్తోమత లేక మిషన్ భగీరథ మంచినీరు తాగుతున్నాము. ఈమధ్య మిషన్ భగీరథ మంచినీటిలో తెలతెల్లగా పౌడర్ మాదిరిగా వస్తుంది మేము ఈ నీటిని తాగాల్సిన పరిస్థితి ఉండడంతో అనారోగ్యాల పాలవుతున్నాము మున్సిపల్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించి మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలి...

**16వ వార్డు నిఖత్ మహిళ**



మిషన్ భగీరథ మంచినీటి పైపు కనెక్షన్లో బోరు వాటర్ కలుస్తుందని ఇన్ని రోజుల నుండి అనుకుంటున్నాం. కానీ మంచి నీటి ట్యాంకులోకి మిషన్ భగీరథ బోరు మోటర్ నీటిని కలిపి అదే నీటిని మిషన్ భగీరథ పైపు కనెక్షన్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదు మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా వస్తుంది ఈ నీటిని తాగి రోగాల పాలవుతున్నాం ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.... **సతీష్ కుమార్**



మిషన్ భగీరథ మంచినీటి పైపులో ఫ్లోరైడ్ వస్తుంది. నీళ్లు కూడా తక్కువ వస్తున్నాయి. ఈ నీటిని మేము వేడి చేసి వడ పోసుకుని తాగాల్సిన పరిస్థితి వస్తుంది గతంలో మంచినీటి సమస్య లేకుండే అధికారుల పర్యవేక్షణ లోపంతో మిషన్ భగీరథ మంచినీరు రంగు మారి వస్తున్నాయి అవి కూడా మూడు నుండి ఐదు బిందెలు మాత్రమే వస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం... **ఎండి మైబు**

గుణం నేర్పుటలో సద్గుణులు
రుణం తీర్చుకోలేనివి మీ పాత్రలు
వృత్తిలో వెలిగిస్తారు జ్ఞాన జ్యోతులు

ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు శిష్యులు
పాఠ్యాల్లో బోధించును జీవిత గమనాలు
ధ్యాస మల్లని లక్ష్యాలకై వేస్తారు పునాదులు
యుక్తిని ఛాత్రుల్లో వెలికితీయు నిపుణులు

లోక భవిష్యత్తు తీర్చిదిద్దే సృష్టికర్తలు అజ్ఞాన
మనే అంధకారాన్ని తొలగించి ధ్యానజ్ఞాన
వికాసం పెంపొందించి పథం ప్రగతి
బాటకు నడిపికష్టాల్లో మిత్రుడిలా కొండంత
భరోసనందించిన.. గురువులందరికి
నా ఈ చిన్ని కవిత అంకితం.

**సుష్మాశ్రీనివాస్. మెరుగు**
**ద్వితీయ సంవత్సరం**
**హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయం**

## రాధాకృష్ణ

1).మద్రాసు రాష్ట్ర వాసుడు
తిరుత్తనిలో పుట్టాడు
సర్వేపల్లి గ్రామమున
వీరాస్వామి వారసుడు!
2).అపర మేధావిగ తాను
తొలి ఉప రాష్ట్రపతి గాను
ఉన్నతమైన పదవిలో
సేవలెన్నొ అందించెను!
3).భారతీయ తత్వవేత్త
తను గొప్ప విద్యావేత్త
సేవలెన్నొ అందించిన
గొప్ప రాజకీయవేత్త!
4).తన సేవలు అద్భుతము
నేడు తన జన్మదినము
తన సేవకి గుర్తుగా
భరతరత్న బహుమానము!
5).భోధనలో శోధనలో
విజ్ఞానపు విలువలలో
సాటిలేని కల్పవల్లి
ఉపాధ్యాయ వృత్తిలో!



**కె. ఆనంద్**
ఎం. ఎ. తెలుగు, ప్రథమ సంవత్సరం
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

## గురుసన్నిధి ఒక వరం

గురు పర బ్రహ్మమై దివ్వెలై నాల్దివ్వెలెలిగించి.!
చీకటికావలి భావి బాట పురద్వారాలు తెరచి.!
శిష్యుల భవితకు పునాది రాళ్ళుగా..!
నీ వెన్నుకుదన్నుగా.!
గురుజీవిత శేషమే దారబోసి, నీ క్లేశ,
దోషములను అక్షర క్షీరంతో కడిగి,
మకిలి పట్టి మదికి రంగులద్ది,
ధృడ బండల గుండెలో శిలను చూసి,
శిల్పియై నిను శిల్పం చేసి,
శిఖరపీఠమున కూర్చుండబెట్టి,
మెట్టులెక్కి మైలురాయిగా నీవు.
నీ వృద్ధి తలచి నిను చూసి మురిసే
మహామనీషి దిగువనే ఉంటాడు..!
దిగువనే ఉంటాడు...! మురిసిపోతుంటాడు.
గురువు కీర్తిని కోరలేదేనాడు..! కోరడేనాడు...!
గురువు లేని ఆ రాఘవుడు రాఘవుడే కాడు..!
గురువు కలిగితే నీవు రాముడౌతావు!
గుణమెరిగి మసులుకుంటావు!
రక్త సంబంధంకాదు చుట్టమసలేకాదు!
జన్మ జన్మల తపోఫలం గురుసన్నిధి వరం!
గురువు అన్న మాట విన్నా యీ జన్మ ధన్యమిక!
తుభ్యం నమో గురో!
తుభ్యం నమో గురో!
తుభ్యం నమో!



**కోట. విజయ్ కుమార్**
ఎం. ఎ. తెలుగు, ప్రథమ సంవత్సరం
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

## సొరకాయ చపాతీ



**కావలసిన పదార్థాలు....** గోధుమపిండి: ఒక కప్పు, సొరకాయ తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, కొత్తిమీర, కరివేపాకు తురుము: కొద్దిగా, జీలకర్ర: ఒక టీస్పూన్, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, కారం: ఒక టీస్పూన్, నూనె: రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం..** ఒక గిన్నెలో గోధుమపిండి, సొరకాయ తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, జీలకర్ర, మిరియాలపొడి, ఉప్పు, కారం వేసి బాగా కలిపి కొంచెం కొంచెం నీళ్లు పోస్తూ ముద్దలా కలపాలి. చివరగా ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి మరోసారి కలిపి పది నిమిషాలు పక్కనపెట్టాలి. పిండి మిశ్రమాన్ని చిన్నచిన్న ముద్దలుగా చేసుకుని పిండివేస్తూ చపాతీలు ఒత్తుకోవాలి. స్టవ్‌మీద పెనం పెట్టి వేడయ్యాక చపాతీలను రెండు వైపులా నూనెవేస్తూ కాల్చుకుంటే వేడివేడి సొరకాయ చపాతీలు సిద్ధం.




## త్వరలో భారీగా తగ్గనున్న బైక్ ధరలు

కేంద్ర సర్కారు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చింది. ఈ క్రమంలో బుధవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో శ్లాబ్‌లను కుదిస్తూ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు మాత్రమే ఉండనున్నాయి. దాంతో పలు వస్తువుల ధరల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. అయితే, తక్కువ సీసీ సామర్థ్యం గల ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరట కలుగనున్నది. 350 సీసీ లేదంటే అంతకంటే తక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న బైక్‌లపై జీఎస్టీని 28శాతం నుంచి 18శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. దాంతో హీరో స్ప్లెండర్, హోండా షైన్ సహా తక్కువ సీసీ ఇంజిన్ సామర్థ్యం గల బౌక్‌ల ధరలన్నీ తగ్గనున్నాయి. ఆయా బైక్‌ల మోడల్స్‌పై పదిశాతం వరకు డబ్బు ఆదా కానున్నది. అయితే, 350 కంటే ఎక్కువ సీసీ గల బైక్‌లను కొనుగోలు చేయాలనుకున్న వారికి మాత్రం నిరాశే మిగలనున్నది. ఎందుకంటే 350సీసీ కంటే ఎక్కువ శక్తివంతమైన ఇంజిన్ సామర్థ్యం గల బైక్‌లను 'సిన్ టాక్స్' శ్లాబ్‌లోనే ఉంచారు. వాటిపై 40శాతం జీఎస్టీ వర్తిస్తుంది. జీఎస్టీ శ్లాబ్‌పై తుది నిర్ణయం తీసుకునే ముందు రాయల్ ఎన్‌ఫీల్డ్, బజాజ్ వంటి కంపెనీలు అన్ని రకాల బైక్‌లపై ఒకే జీఎస్టీ రేట్‌ను వర్తింపజేయాలని కోరాయి. అయితే, 390సీసీ, 400సీసీ, 450సీసీ, 650సీసీ, బీఎండబ్ల్యూ, కవాసకి, హోండా, యమహా క్లాస్ బైక్‌లపై కూడా 40శాతం విధించనున్నారు. నివేదిక ప్రకారం కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తాయి. అప్పటిలోగా బైక్‌లను కొనుగోలు చేస్తే 10శాతం వరకు ఆదా చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం, బైక్‌లపై జీఎస్టీ 28శాతం వర్తిస్తున్నది. అయితే, 400 సీసీ అంతకంటే ఎక్కువ సీసీ మోటార్ సైకిల్స్‌ను కొనుగోలు చేయాలని భావిస్తే మాత్రం ఎమాత్రం ఆలస్యం చేయకుండా ఇప్పుడే కొనుగోలు చేయడం ఉత్తమమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుత జీఎస్టీ సెప్టెంబర్ 21 వరకు అవకాశం ఉంటుంది. 22వ తేదీ తర్వాత ఆయా బైక్‌ల ధరలను పెరిగే అవకాశాలున్నాయి. బజాజ్ పల్సర్ NS 400Z, బజాజ్ డొమినార్ 400, KTM 390 డ్యూక్, KTM 390 RC, రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ 450, రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 450, రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350, రాయల్ ఎన్‌ఫీల్డ్ కాంటినెంటల్ GT 650, ట్రయంఫ్ స్పీడ్ 400, ట్రయంఫ్ థ్రక్స్టన్ 400, ట్రయంఫ్ స్పీడ్ T4, ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400X, హోండా CB 650R ధరలు పెరగనున్నాయి. బజాజ్, రాయల్ ఎన్‌ఫీల్డ్, ట్రయంఫ్, ఏటీఎం వంటి కంపెనీలు ప్రీమియం సెగ్మెంట్ బైక్‌లను సరసమైన ధరలకు తయారు చేస్తున్నాయి. స్థానిక తయారీ ఈ కంపెనీలకు పెద్ద ఇంజిన్‌లతో బైక్‌ల ధరను సమతుల్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఈ విభాగంలో బైక్‌లు ఇప్పటికే చాలా తక్కువ సంఖ్యలో అమ్ముడవుతున్నాయి. ఇప్పుడు పన్నులు పెరిగితే 350సీసీ.. అంతకంటే కంటే ఎక్కువ సీసీ ఉన్న బైక్‌ల అమ్మకాలు మరింత పడిపోయే అవకాశాలున్నాయి.






# జీఎస్టీ సంస్కరణలు

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. జీఎస్టీ శ్లాబ్‌లను మారుతూ జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ నాలుగు శ్లాబ్‌ల స్థానంలో ఇకపై రెండు మాత్రమే ఉండనున్నాయి. ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్‌లను జీఎస్టీ కౌన్సిల్ తొలగించింది. ఈ క్రమంలో ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలు, జీఎస్టీ సంస్కరణలతో మార్కెట్లు భారీ లాభాల్లో ప్రారంభమయ్యాయి. మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో భారీగా అమ్మకాలు జరగడంతో మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌లో పోలిస్తే సెన్సెక్స్ 81,456.67 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,456.67 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. 80,608.94 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 150.30 పాయింట్ల లాభంతో 80,718.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.25 పాయింట్లు పెరిగి 24,734.30 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.6 శాతం పతనమయ్యాయి. నిఫ్టీలో ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, అపోలో హాస్పిటల్స్, నెస్లే లాభాల్లో కొనసాగగా.. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా కన్స్యూమర్, విప్రో, భారత్ ఎలక్ట్రానిక్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ దాదాపు 1శాతం, ఎఫ్‌సీఎంజీ ఇండెక్స్ 0.3 శాతం, ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బ్రిటానియా, బాటా ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, టీవీఎస్ మోటార్ జీఎస్టీ పన్ను కోతల తర్వాత ఒకటి నుంచి ఆరుశాతం వరకు పెరిగాయి. జీఎస్టీ 12శాతం నుంచి 5శాతానికి తగ్గింపుతో బికాజీ, ప్రతాప్ స్నాక్స్ షేర్లు 3శాతం పెరిగాయి. పన్నును 28 శాతం నుంచి 40 శాతానికి పెంచడంతో డెల్టా కార్ప్ షేర్లు 8శాతం పడిపోయాయి. బీఎస్ఇలో దాదాపు 140 స్టాక్‌లు 52 వారాల గరిష్టానికి చేరాయి. ఎం అండ్ ఎం, జైడస్ వెల్నెస్, మహారాష్ట్ర స్కూటర్స్, ముత్తూట్ ఫైనాన్స్, నువోకో విస్టాస్, కమ్మిన్స్ ఇండియా, ఐషర్ మోటార్స్, నైకా, టీవీఎస్ మోటార్, లెమన్ ట్రీ హోటల్స్, మారికో, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, దాల్మియా భారత్, ఎంఆర్ఎఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండియా సిమెంట్స్, మారుతి సుజుకి, పేటీఎం ఉన్నాయి. యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 14 పైసలు తగ్గి 88.16 వద్ద ముగిసింది.

## సిమెంట్, ఉక్కుపై జీఎస్టీ రేట్ల తగ్గింపు

కేంద్రం ప్రభుత్వం జీఎస్టీలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. నాలుగు శ్లాబులను రెండిం టికి కుదించింది. ఈ మార్పుతో రియల్ ఎస్టేట్‌కు ఊతం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. నిర్మాణరంగంలోని పలు వస్తువల ధరలకు సంబంధించిన శ్లాబ్‌ను మార్చడంతో ఇన్‌పుట్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంటున్నారు.

భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా సీబీఆర్ఈ అధ్యక్షుడు, సీఈవో అన్షుమాన్ జీఎస్టీ మార్పుతో వ్యయ ప్రభావాలను హైలెట్ చేశారు. సిమెంట్, స్టీల్, ఇతర ఇన్‌పుట్స్ సాధారణంగా మొత్తం నిర్మాణ వ్యయంలో 40–45 శాతం వాటా కలిగి ఉంటాయని తెలిపారు. దాంతో తగ్గింపు ప్రాజెక్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు పొదుపులో కొంత భాగాన్ని గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయవచ్చని.. దాంతో గృహాలను కొ నుగోలు చేసే అవకాశం పెరగడంతో అన్నిరంగాల్లో డిమాండ్‌ను పెంచుతుందన్నారు. పండుగ సీజన్‌లో సరైన సమయంలోనే జీఎస్టీ సంస్కరణలు వచ్చాయి. గృహాభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధారిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ విస్తృత దృష్టికి ప్రభుత్వ చర్యలు ఊతమిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హిరనందని గ్రూప్, నరేడ్కో నేషనల్ చైర్మన్ నిరంజన్ హిరనందని కేంద్రం నిర్ణయాన్ని భారతీయ వినియోగదారులకు 'పండుగ కానుక'గా, ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రోత్సాహకంగా అభివర్ణించారు. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల రంగాలకు, సిమెంట్, ఉక్కు వంటి కీలకమైన నిర్మాణ సామగ్రిపై జీఎస్టీని 28శాతం నుంచి 18శాతానికి తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణగా పేర్కొన్నారు. నిర్మాణ వ్యయంలో తగ్గుదల గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయడం వల్ల.. గృహ నిర్మాణ రంగం ఎక్కువగా ప్రయోజనం పొందుతుందని హిరనందని తెలిపారు.

. డెవలపర్లకు మాత్రమే కాకుండా వినియోగదారులకు, గృహనిర్మాణ రంగానికి.. భారతదేశ దీర్ఘకాలిక వృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ చర్య రియల్ ఎస్టేట్, సంబంధిత పరిశ్రమలకు ప్రత్యేక ఉపశమనం కల్పిస్తుందని హరిబాబు తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగానికి, దేశ వృద్ధికి ఒక విజయమని.. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక ఊపును సృష్టించే ప్రగతిశీల చర్యగా భావిస్తున్నామన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి

## జనరంజక... సాహితీవేత్త ఆరుద్ర



**త్యాగరాయ గాన సభలో జనరంజకంగ సంగీత విభావరి**

**అభ్యుదయ కవులలో శ్రీ శ్రీ తో సమానంగా సాహిత్యాన్ని సృష్టించిన కవి ఆరుద్ర**

**హెచ్.సి.యు తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**



**నినాదం, (హైదరాబాద్):** ప్రముఖ సాహితీవేత్త ఆరుద్ర ప్రయోగవాది, అభ్యుదయ వాది, సామ్య వాది అనీ, కవిత్వం, కథలు, నవలలు, సినీగేయాలు, సాహిత్య విమర్శ, పరిశోధన వంటి అనేక రంగాల్లో బహుముఖప్రజ్ఞాశాలి అని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) సమర్పణలో మహాకవి ఆరుద్ర (భాగవతుల సదాశివ శంకర శాస్త్రి) శత జయంతి సందర్భంగా 'ఆరుద్ర సినీ పాటకు పట్టాభిషేకం' శీర్షిక పేరుతో శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదికలో సినీ సంగీత విభావరి జనరంజకంగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హెచ్.సి.యు తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభ్యుదయ కవులలో శ్రీ శ్రీ తో సమానంగా సాహిత్యాన్ని ఆరుద్ర సాహిత్యాన్ని సృష్టించారనీ, సాహిత్యాన్ని సామాన్య ప్రజలు కూడా అవగాహన చేసుకొనేటట్లు సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని రచించారని ఆయన చెప్పారు. తెలంగాణాలో కాశీమ్ రజ్వీ దురంతాలకు స్పందించి 'త్వమేవాహం' కావ్యాన్ని, మధ్యతరగతి జీవితాలను ప్రతిఫలిస్తూ 'సినీవాలి' కావ్యాల్నీ రచించారని ఆయన చెప్పారు. సమాజంలోని వివిధ రుగ్మతలను రూపు మాపే విధంగా చమత్కారం, వ్యంగ్యం, హాస్యాలతో కూనలమ్మ పదాలు, ఇంటింటి పజ్యాలు వంటివి రాశారని కొన్ని ఉదాహరణలతో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. ఆయన రాసిన కావ్యాలు అభ్యుదయ ఆకాంక్షతో వెలువడి ఆరుద్రకు మంచిపేరు తీసుకొచ్చాయని ఆయన పేర్కొన్నారు. తాను ఆరుద్ర రచనలపై పరిశోధన చేశాననీ, ఆయన జీవితకాల పరిశోధనగా సమగ్ర ఆంధ్ర సాహిత్యం (13సంపుటాలు) నిలుస్తాయనీ, సాహిత్యాన్ని సామాన్యులు కూడా అవగాహన చేసుకొనే సృజనాత్మక పద్ధతిలో రచించారని ఆయన వ్యాఖ్యానించారు. వంశీ సంస్థ రథసారధి శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు మాట్లాడుతూ ఆరుద్ర రాసిన కవితలు, వ్యాసాలు, కథలు, నవలలు, నాటికలు, పరిశోధనలు, అనువాదలు, సినీ పాటలు తెలుగు సాహిత్య చరిత్ర లో శాశ్వతంగా నిలిచిపోయన్నారు. ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావును సంస్థ రథసారధి వంశీ రామరాజు ఘనంగా సత్కరించారు. ఈ సభలో రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి, శైలజ సుంకరపల్లి తది తరులు పాల్గొన్నారు. సభకు ముందు జరిగిన సినీ సంగీత విభావరి లో గాయనీ గాయకులు లలితారావు, నిషజ రమణ. అనంత లక్ష్మి, ఎస్.పీ. నిర్మల, గంటి శైలజ, వీ.ఆర్. కే. ఫణి, పర్వతం రవీందర్, శేషుకుమార్, రవి కుమార్, టీ.వీ. రావు, గంటి రామకృష్ణ వీరంతా పలు తెలుగు చిత్రాల్లో ఆరుద్ర రాసిన పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. హృషీకేష్ సినీ సంగీత విభావరికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు కరవోకె సహకారం అందించారు.

## మారిన జీఎస్టీ శ్లాబులు

**ఏసీలు, టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ధరలు తగ్గుతాయా.. పెరుగుతాయా..?**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబులు ఉండగా.. రెండింటికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. బుధవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలకు ఆమోదం తెలిపారు. ఈ నెల 22 నుంచి కొత్త శ్లాబులు అమలులోకి రానున్నాయి. ప్రభుత్వం ఎలక్ట్రానిక్ వస్తువులపై పన్నును తగ్గించింది. చాలా ఉత్పత్తులపై జీఎస్టీ 28శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయాలనుకునే వారికి మాత్రం ఎలాంటి ఊరటనివ్వలేదు. జీఎస్టీ సంస్కరణల తర్వాత కూడా స్మార్ట్‌ఫోన్లపై జీఎస్టీ 18శాతం వర్తిస్తుంది. మొబైల్ ఫోన్లు ఇప్పటికే 18శాతం శ్లాబ్‌లోనే ఉంటుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.





మొదటిపేజీ తరువాయి

భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఇందులోభాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటు లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రిగారు మాట్లాడుతూ జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన విఆర్వో, వి.ఆర్.ఎ లకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరి రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో విఆర్వో , విఆర్ఎ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామని ప్రకటించారు. చారిత్రాత్మక మైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలో పేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటివారం నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నా మని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడం అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయ్యాయని లో 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించడం జరిగిందన్నారు.

## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరా బాద్–శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

## స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

నల్గొండ, నినాదం:

నల్గొండలో విషాదం చోటు–చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు– నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

న్యూఢిల్లీ, నినాదం:

ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం–1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్ల డిరచారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం–7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసు లుబాటు– ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా–పబ్లిసిటీ– సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీ చేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పు పట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించ లేదన్నారు.

## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

హైదరాబాద్ :

నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యా యులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభిం చింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యా యుల నియామకానికి సంబంధించిన డిఎస్సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది.

# ‘గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్’ గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత ‘తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్’ వల్ల ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రభుత్వ పాలన తదితర రంగాల్లో కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. హైదరా బాద్ లో తెలంగాణ భాగస్వామ్యంతో ‘ఏఐ’ ఆర్అండ్ డీ సెంటర్ ను ప్రారంభించేందుకు ముందుకు రావాలని యూఏఈ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాను ఆహ్వానించారు.

**నానో జీసీసీలు, డిజిటల్ హబ్స్ ఏర్పాటుకు..**

‘తెలంగాణ భారతదేశంలో నాలుగో అతిపెద్ద యూఏఐ ఆర్థిక వ్యవస్థగా ఉంది. జూలై 2025 నాటికి ₹1.26 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. చెల్లింపులు, బ్లాక్‌చెయిన్, డిజిటల్ వాణిజ్యంలో కొత్త ఆవిష్కరణలకు ఫిన్‌టెక్ శాండ్‌బాక్స్ అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో యూఏఈ డిజిటల్ ఆర్థిక సంస్థలకు భారత్ లో ప్రవేశ కేంద్రంగా హైదరాబాద్ అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుంది’ అని మంత్రి శ్రీధర్ బాబు యూఏఈ మంత్రి యూఏఐ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామాకు వివరిం చారు. జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలమని, ఇక్కడ యూఏఐ కంపెనీలు నానో–జీసీసీలు, డిజిటల్ హబ్స్ ను ప్రారంభించేలా చొరవ చూపాలని కోరారు.

**‘తెలంగాణ–యూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ’.**

డీప్–టెక్, ఏఐ స్టార్టప్ లలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ సావరిన్ ఫండ్స్, వెంచర్ క్యాపిటల్ సంస్థలకు మంచి అవకాశాలు ఉన్నాయని సూచించారు. ‘ఏఐ, స్టార్టప్ సమ్మిట్’ను యూఏఈతో కలిసి నిర్వహించేందుకు తెలంగాణ ఆసక్తిగా ఉందని,





ఇందుకు సహకరించాలని కోరారు. స్మార్ట్ మొబిలిటీ, లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ, గృహ నిర్మాణం, ఇ–గవర్నెన్స్ తదితర రంగాల్లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ సంస్థలు మంచి అవకాశాలు న్నాయని చెప్పారు. గేమింగ్‌లో ‘తెలంగాణ–యూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ’ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని మంత్రి శ్రీధర్ బాబు యూఏఈ ప్రభుత్వాన్ని ఆహ్వానించారు.

**‘స్టార్ గేట్’ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవ్వండి; యూఏఐ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామా**

తెలంగాణను ‘గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్’ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను యూఏఐ మంత్రి ఓమర్ బిన్ సుల్తాన్ అల్ ఓలామా ప్రశంసించారు. ఏఐ, డిజిటల్ ఎకానమీ, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, గేమింగ్ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 100 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో యూఏఈ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఏఐ ఆధారిత ‘స్టార్ గేట్’ ప్రాజెక్టు గురించి మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. ఈ ప్రాజెక్టులో తెలంగాణ కీలక భాగస్వామిగా మారాలని ఆకాంక్షించారు. త్వరలో యూఏఐలో నిర్వహించనున్న ‘ఫిన్ టెక్ స్టార్టప్స్’ సమ్మిట్ లో తెలంగాణ కంపెనీలను కూడా భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమ త్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు–స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటి కప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాన న్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు–మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్త కుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుం బాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డి లోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీల నలో సీఎం గుర్తించారు. తాము పరామర్శిం చుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటా మని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరద లకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిరదని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలిం చారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపో యిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మా ణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

### అధికారులు సమ న్వయంతో పనిచేయాలి

వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరి గిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరా మర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నా యని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికా రులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠ శాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందిం చారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు– చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీ యాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహ రించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతిని ధులు తమ నియోజకవర్గాలకు సంబంధిం



చిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్త కుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడా నికి అధికారులు కృషి చేయాలని సీఎం వివ రించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబా టులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివా సరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

**బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం**

గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధి తులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీ లించారు. లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరి శీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశిం చారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మిం చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## ఇంకెన్నాళ్లు బీఆర్‌ఎస్‌కు దోచిపెడతారు

కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం):

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషి యేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారు లంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతా రని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాల న్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదని అన్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరి కొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ ‘‘మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు.’’అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియే షన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు. అని వ్యాఖ్యానించారు. ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లిఖార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడికి వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి ‘గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉంది. మరి ఆ సొమ్మును ఏం చేశారు. సమాజా నికి ఏమైనా సేవ చేశారా గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు. కనీసం తట్టెడు మట్టి పోశారా కరెంట్ బిల్లులైనా కట్టారా అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా అవేమీ చేయరు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు. తీస్తా ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా అని అన్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసో సియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ, ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ, ముందుకు సాగారు.ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ సునీల్ రావు, కొలగాని శ్రీనివాస్, గుగ్గిళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం

న్యూఢిల్లీ, నినాదం:



కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావ ళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చి నట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు–సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోం దన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తు వుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్ర్య తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభి వర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళ మైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడిరచాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

న్యూఢిల్లీ, నినాదం:

ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విప్తతుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరా మన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25–28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటిం చాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మర మ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్టాన్రికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్టాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్లు–మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ– ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమా వేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థి తులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండిరచే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతా రామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, సెప్టెంబర్ 4 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రానగర్ ఫేజ్-2, మంగాపురం కాలనీలలో 24 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాలరావు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సతీష్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య, అలీముద్దీన్, సలీముద్దిన్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, బాలయ్య గౌడ్, చారి, రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు అపర సంజీవిని



**జెఎంసి మాజీ కార్పొరేటర్ నవీన్ కుమార్**

**జవహర్‌నగర్, సెప్టెంబర్4 (నినాదం):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అపర సంజీవని లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జమాల్ పూర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని చర్చి మల్కారం వాస్తవ్యులు అందే రామచందర్ అనారోగ్యానికి గురవ్వగా స్థానిక మాజీ కార్పొరేటర్ నవీన్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన మాజీ కార్పొరేటర్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ద్వారా మంజూరు చేయించారు .ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అపర సంజీవని లాంటిదని స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహాయంతో రెండు లక్షల చెక్కును అందే రాంచందర్ కు అందివ్వడం ముదాబావమన్నారు. కార్పొరేషన్ పరిధిలో పేద ప్రజలే ఎక్కువగా నివసిస్తున్నారని వారి ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకొని నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టీల పేరుతో పుష్ప సురేష్‌ల మోసాలు

**కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో బాధితుల పిర్యాదు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్4,(నినాదం):** కాప్రా మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లో అక్రమ చిట్టీలు నడుపుతూ ప్రజలను మోసం చేస్తున్న సురేష్ పుష్పాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిస్తున్న కుషాయిగూడ పోలీసులు శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన రమ్య స్వాతి అనే మహిళ పుష్ప వద్ద ఐదు లక్షల రూపాయల చిట్టీలు వేసింది చిట్టీ పూర్తి అయిపోయినప్పటికీ చిట్టీ డబ్బులు ఇచ్చేందుకు మూడు చెక్కులు (ప్రాంసరీ నోట్లు) తీసుకుంది. బోయినపల్లి పుష్ప రమ్య స్వాతి దగ్గర అవి ఇవ్వకుండా ఏకంగా రమ్య స్వాతి పై ఏలూరు కోర్టులో సురేష్ అనే గుర్తు తెలియని వ్యక్తితో పుష్ప కేసు వేయించింది. ఏలూరు కోట నుంచి రమ్య స్వాతికి కోర్టు నుండి సమానులు రావడంతో అవాక్కయ్యారు. దీంతో కంగతిన్న రమ్య స్వాతి కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి సురేష్ పుష్పాలపై ఫిర్యాదు చేయడంతో 406,420 వివిధ సెక్షన్ల కింద నమ్మకద్రోహం చీటింగ్ మోసం దగాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిస్తున్న కుషాయిగూడ పోలీసులు

## బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు



**వికారాబాద్, సెప్టెంబర్ 4 (నినాదం) :** స్థానిక ఎన్నిక సందడి మొదలైన నేపథ్యంలో పార్టీ లు మారాలి అనుకున్న నాయకులు సిద్ధమయ్యారు. గురువారం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ చైర్మన్ జి నాగేందర్ గౌడ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని నవాబుపేట మండలానికి చెందిన పలువురు నాయకులు బీజేపీ, ఇతర పార్టీ ల నుండి బి ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రానున్నది బీ ఆర్ ఎస్ రాజ్యమేనని అన్నారు. ప్రతీ కార్యకర్త స్థానిక సమరంలో కష్టించి పనిచేయాలని పార్టీ సత్తా చాటాలని ఆమె పిలుపు నిచ్చారు. అధైర్యపడకుండా పనిచేయాలని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామర్థ్యమేమిటో ప్రజలకు బోధపడిందని స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత బయటపడడం ఖాయమని ఆమె చెప్పారు. రాష్ట్ర సుభిక్షంగా ఉండాలంటే బి ఆర్ ఎస్ పాలనతోనే సాధ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, నాయకులు మహేశ్వర్ రెడ్డి, జగన్ రెడ్డి, విజయ్ కుమార్, శాంతకుమార్, పురుషోత్తం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ లో వినాయక చవితి పర్వదినాన్ని పుర స్కరించుకుని గురువారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి పలు వినాయక మండపాలను సందర్శించి, ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడని, గణాలన్నిటిని ఏకతాటిపై నడిపించే వాడు. ప్రథమ పూజ్యున్ని భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందామని, చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన స్వగృహం ప్రాంగణంలోనే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**కొడంగల్, సెప్టెంబర్,04(నినాదం) :** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్-సంతోష దంపతులను పూలమాలలు, శాలువా లతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్ర వివరించారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని, ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శాలివాహన కుమ్మరి సంఘం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎంపీ ఈటెలకు వినతి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో శాలివాహన (కుమ్మరి) సంఘం నిర్మాణానికి కావాల్సిన స్థలం కేటాయించాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల రామచంద్రరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, నర్సింహా చారి, కొమ్ము ప్రశాంత్, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలో సుమారు 100 కుటుంబాలు తాతల కాలం నాటి నుండి కుమ్మరి కుల వృత్తినే జీవనాదారంగా జీవిస్తున్నము. ఇన్నిరోజులు ఇండ్ల మధ్యలో కాళీ స్థలాల్లో కుమ్మరి వాములు ఏర్పాటు చేసుకొని కుండలు తయారు చేసుకుని వాటిని కాల్చామన్నారు. ప్రస్తుతం మా గ్రామాలు పట్టణంగా అవతరించిన తరువాత స్థలాల్లో భవన నిర్మాణాలు జరిగి కుండలు చేసుకోవడానికి, ఎండబెట్టి వాములో పెట్టి కాల్చుకోవడానికి కావలసిన స్థలాలు లేక మాకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మాకు జీవనాదారమైన కుమ్మరి వృత్తిని కొనసాగించడానికి సుమారు రెండు ఎకరాలు ప్రభుత్వం నుండి స్థలం కేటాయింపునకు సహకరించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు అందజేసిన వినతి పత్రములో వివరించారు. ఈ కార్యక్రమం లో ఎలిజాల రాజయ్య, మల్లేష్, రమేష్, నాగభూషణం, కృష్ణ, రాజు, శివ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చెరువులో గణేష్ నిమజ్జనం పరిశీలన



**అల్వాల్, సెప్టెంబర్ 4 (నినాదం) :** అల్వాల్ కొత్తచెరువు జరుగుతున్న గణేష్ నిమర్జనం కార్యక్రమాలను పరిశీలిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నిమజ్జనం సాఫీగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, సయ్యద్ సాజిత్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అవసరమైన మందులు అందాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**మల్కాజిగిరి డ్రగ్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ**

**కెమిస్ట్స్ సమస్యల పరిష్కారం, అభివృద్ధికి కృషి చేస్తా : జిల్లా కెమిస్ట్ అధ్యక్షుడు జి వేణుగోపాల్ శర్మ**

**అల్వాల్, సెప్టెంబర్ 4 (నినాదం) :** అవసరం ఉన్న పేషెంట్స్ కు అవసరమయిన మందులు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మల్కాజిగిరి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ అన్నారు. కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులందరూ ఐక్యతతో ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని, అసోసియేషన్ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గొంగులూరి వేణుగోపాల్ శర్మ చెప్పారు. గురువారం అల్వాల్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అల్వాల్ మెడికల్ కెమిస్ట్రీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్వాల్ లోని మెడికల్ షాప్ యజమానులకు ప్రభుత్వ నిబంధనలు, పాలసీపై డ్రగ్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ అవగాహన కల్పించారు. తయారీదారులు డీలర్లు డిస్ట్రిబ్యూటర్లు చేసే పొరపాట్లకు రిటైలర్లు బాధ్యులు కాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రిస్క్రిప్షన్లు, బ్యాచ్ నంబర్లు లేకుండా ఎవరు మందులు అమ్మకూడదని తెలిపారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు జి వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ మెడికల్ షాప్ యజమానులు అందరూ ఐక్యతగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని, కొరకు కురు మద్దతుగా ఉంటూ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుమలరెడ్డి, కోశాధికారి బి నాగరాజు, అల్వాల్ మండల్ కెమిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ కె శంకర్, ట్రెజరర్ వెంకట నరసయ్య, అల్వాల్ మెడికల్ షాప్ ల యజమానులు పాల్గొన్నారు.




## మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**అల్వాల్, సెప్టెంబర్ 4 (నినాదం) :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో జల మండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ నిర్వహించారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి పైపులైన్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌకూర గృహ కల్పలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి ఆలోకేషన్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.కోకూర్ జనప్రియ ఆర్కేడ్ విషయానికి సంబంధించి, అవసరమైన అండర్టేకింగ్ లెటర్ ( అఫిడవిట్)ను తీసుకుని, జలమండలి ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మ పేర్కొన్నారు. మచ్చ బొల్లారం ప్రాంతంలోని ఏడు కాలనీలకు ట్రంక్ మెయిన్ ఏర్పాటు పనులను 50:50 నిష్పత్తిలో పూర్తి చేయాలని సూచించారు. పంచశీల కాలనీలో త్రాగునీటి సరఫరా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. బోర్ వెల్స్‌కు సంబంధించిన మీటర్ల అనుసంధానం కోసం జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారుల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మల్కాజ్గిరి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను మంజూరు చేసేందుకు తాను ముమ్మరంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జలమండలి మేనేజర్ సునీల్, డీజీఎం లు సాంబయ్య, రాజు, మేనేజర్లు మల్లికార్జున్, సృజయ్ టిఆర్ఎస్ నాయకులు వెంకన్న అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ధ్యేయం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయమని, అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కొరకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నానని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో వాటర్ హెడ్ ఆఫ్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో రూ. 2 లక్షల 15 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాటర్ హెడ్ ఆఫ్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో రూ. 2 లక్షల 15 వేల రూపాయలతో నూతనంగా వాటర్ ట్యాంక్ ను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయమని, వారి సేవలు అమోఘమని కొనియాడారు. అదేవిధంగా సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ నుండి సుచిత్ర వరకు లింక్ రోడ్ పనులు మంజూరు

**అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే.**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ సుచిత్రా రోడ్, సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్‌ను కలిపేలా మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరైన లింక్ రోడ్డును సంబంధిత హెచ్ ఆర్ డి సి ఎల్ (HRDCL) అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి పూర్తయిన తర్వాత రెండు ప్రధాన రహదారులపై ఉన్న ట్రాఫిక్ భారము తగ్గుతుందన్నారు. దీంతో ప్రజలకు ప్రయాణ సమయం, నిరీక్షణ బాధ తగ్గుతుందని తెలిపారు. నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా మెరుగైన కనెక్టివిటీ, సాఫీగా ట్రాఫిక్ ప్రవాహం, ప్రజలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులు ఈఈ మెహబూబ్ మియా, డిఈ అరవింద్, ఎఈ శ్రీలత, బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్, కాలే నాగేష్, బలరాం, బాల మల్లేష్, విజయ హరీష్, కాలే గణేష్, మధు కృష్ణ మరియు లక్ష్మీ గంగా ఎంక్లేవ్ వాసులు రమణా రెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్తి రెడ్డి, కౌశిక్, సాయికిరణ్ గౌడ్, లోటస్ హెూమ్స్, లోటస్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ వాసులు సతీష్ చంద్ర, పురుషోత్తం చారి, సాయిప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ వర్మ, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ పరిధిలో ఘనంగా నిమజ్జనం ఏర్పాట్లు

**20 వేల విగ్రహాలకు చెరువులు కుంటలు,**
**12 వేల మంది పోలీస్ సిబ్బంది సిద్ధం**
**పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్4,(నినాదం):** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరూర్ నగర్ కట్టను రాచకొండ సిపి సుధీర్ బాబు సందర్శించి చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిపి మాట్లాడుతూ వినాయక నిమర్జనం ఇప్పటివరకు 3వేలు గణనాధులు నిమజ్జనం కాగా, ఇంకా 20 వేల విగ్రహాల వరకు రాచకొండ పరిధిలోని పలు చెరువులు కుంటలలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని సుధీర్ బాబు తెలిపారు అలాగే ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఆటంకం కలగకుండా అధికారులు, పోలీసులు షీ టీమ్స్ ఎస్ఓటీ టీం మెడికల్ ట్రీట్మెంట్ టీమ్స్ కూడా సిద్ధంగా ఉంచామని సుధీర్ బాబు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 12 వేల మంది పోలీసు అధికారులతో ఈ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులతో కలిసి సరూర్ నగర్ చెవులో ఉన్న బోటులో ఎక్కి అక్కడి వాతావ రణాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. సిపి వెంట డిసిపిలు, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు పాల్గొన్నారు.

## ఆది దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మల్లికార్జున నగర్ శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**



**జవహర్‌నగర్, సెప్టెంబర్4(నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొ రేషన్ లోని మల్లికార్జున నగర్ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కొలువుదీరిన గణేశునికి నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించి 9వ రోజు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, జవహర్ నగర్ లోని ప్రజలకు గణేష్ ని ఆశీస్సులు ఉండా లని ప్రజలు భక్తి భావం కలిగి ఉండాలని నేటి యువత సరైన మార్గం అలవర్చుకోవాలని సేవా భావం కలిగి ఉండాలని ఆకాంక్షించారు, అనం తరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, పల్లపు రవి, మాట్ల వినయ్ కుమార్, విలాసాగర్ రవి, ఎండి హయత్, శివకుమార్, వెంకటేష్, చంద్రమౌళి, చారి, కే ప్రశాంత్, మహిళలు పాల్గొన్నారు

## ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**మహేశ్వరం సెప్టెంబర్ 4 (నినాదం) :** కద్తాల్ గ్రామంలో గణపతి మండపాల సందర్శనలో ఎర్రోళ్ల రాఘవేందర్ కద్తాల్ గ్రామంలో వివిధ కుల సంఘాలు మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ మండపాలను తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ స్థానిక నేతలతో కలిసి గురువారం సందర్శించారు.మండపాలలో ఏర్పాటు చేసిన మహాగణప తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి పూజలు చేశారు. అనంతరం కద్తల గ్రామం 2వ వార్డులో మహా పోచమ్మ గుడి శ్రీ వినాయక మండపం దగ్గర ఎర్రోళ్ల రాఘ వేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గణేశ నవరాత్రుల సందర్భంగా గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. ఇది భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. యువత భవిష్యత్తులో ఇలానే సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కద్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, సీఐ సిహెచ్ గంగాధర్, ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి అల్లాజీ, మాజీ ఎంపీటీసీ గురిగల్ల లక్ష్మయ్య, కర్రోల్ల భిక్షపతి, చెన్నయ్య,యువజన నాయకులు కంబలపల్లి అంజి, కృష్ణ, కాలే వెంకటేష్, మంకి శ్రీను, కంబలపల్లీ వెంకటేష్, సత్యం, పురుషోత్తం,పోతగల్ల మహేష్, పోతగల్ల మురళీ, కొప్పు వేణు, గ్రామస్థులు, భక్తులు మహిళలు,పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ఎమ్మెల్సీ, ఏమ్మెల్యే లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ మునిసిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేచురల్ డైనింగ్‌లో పులుగులతా రెడ్డి ప్రతిభ



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** హుజురాబాద్ పట్టణానికి చెందిన పులుగు లతారెడ్డి నచురల్ డైనింగ్ ప్రింటింగ్ లో విశేష ప్రతిభ కనబరిచారు. దీనిలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్లో సాంకేతిక శిక్షణ పూర్తి చేసుకున్నారు .అగ్రి హబ్ 150 అంకుర్ సంస్థలకు నాబార్డ్ ఆర్థిక సహాయంతో తోడ్పాటు అందించాలని అంకుర్ సంస్థలలో ప్రతినిధి పులుగు లతారెడ్డి నేచరల్ డైనింగ్, ప్రింటింగ్ లో సర్టిఫికెట్ అందుకున్నారు .ఈ సందర్బంగా పలువురు అభినందించారు .ఈ కార్యక్రమం లో నాబార్డ్ డి. జి ఎం. దీప్తి, వి హబ్ ప్రతినిధి సీత, అగ్రి వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్ విద్యాసాగర్, అగ్రి హబ్ ఎండి వెంకటేశ్వర్లు, అగ్రి హబ్ సీఈవో విజయ్ నడిమిట్టి, వివిధ స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం) :** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క శక్తి ఉపాధ్యాయునిదే. మనం ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం. మన కర్తవ్యాన్ని గుర్తుంచుకుని, దానికి అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులుగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాధాన్యతను, విలువలను వారి వారి మాటల్లో పంచుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఉపాధ్యాయు లందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనుకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వియుయం. ప్రసాద్, టియస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపి క్రిష్ణ, శ్రీకర్, కవితాప్రసాద్, శర్మిష్ఠ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో అధ్యాపకుని పాత్ర మరువలేనిది

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో ఉపాధ్యాయ దినోత్సవ ముందస్తు వేడుకలు**




**హుస్నాబాద్ సెప్టెంబర్ 4 (నినాదం) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు గురువారం నాడు సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ ముందస్తు వేడుకలను జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి, కృత్రిమ మేధా ఏనాటికి ఉపాధ్యాయుని స్థానాన్ని భర్తీ చేయలేదని తెలుపుతూ, విద్యార్థుల బహుముఖాభివృద్ధికి ఉపాధ్యాయుని అంకిత భావం, నిబద్ధత మరియు బోధన తోడవుతాయని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ అంచెలంచెలుగా ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నతమైన స్థానమైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన క్రమాన్ని వివరించారు. గురువు అంటే చీకటిని పారద్రోలి వెలుతురుని ప్రసాదించే వ్యక్తిగా అభివర్ణిస్తూ, యువత ఈనాడు డిజిటల్ ప్రపంచంలో పడి, చెడుకు ఆకర్షితమై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు ఇప్పుడున్న కాలంలో నిస్వార్థంతో విద్యార్థులకు సరైన మార్గనిర్దేశకత్వం చేయవలసిన గురుతరమైన బాధ్యత గురువులపైనే ఉన్నదని వివరించారు. కృత్రిమ మేధా కాలంలో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశం పైన నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అధ్యాపక స్థాయి నుండి ఆచార్య స్థాయికి ఎదిగిన ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతిని అధ్యాపక బృందం విద్యార్థులు శాలువాతో మరియు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. విద్యార్థులు అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానిని పూలమాలతో సత్కరించి ఘన నివాళులు అర్పించారు. ఉపా ధ్యాయుల గొప్పతనాన్ని వివరిస్తూ సాగిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన పలురుని ఆకట్టుకు న్నది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నైనా దేవి సమన్వయక ర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులను సన్మానించిన వాసవి వనితక్లబ్ సభ్యులు




**జమ్మికుంట, సెప్టెంబర్4 (నినాదం) :** వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె సి గుప్తా జయంతి సందర్భంగా సెప్టెంబర్ మొదటి వారంలో వివిధ సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వామిశెట్టి అఖిలాండం నూక సంధ్యారాణి లు ఒక ప్రకటన లో తెలిపారు. వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు కేసి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి మాత ఆల యంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరు కులు అందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా గురువారం జర్నలిస్టులను, సేవలో భాగంగా పేపర్ బాయ్ గా పని చేస్తున్న సంతోష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట వాసవి వనిత క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణ మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసి గుప్త జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే సెప్టెంబర్ మొదటి వారంలో అన్ని రంగాల్లో ఉన్న వారిని సన్మానించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సమాజంలో ఎవరికి సేవ చేయాలన్న ముందు ఉండేది ఆర్యవైశ్యులే అని అలాంటి ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలబడి వాసవి వనిత క్లబ్ ద్వారా నిస్వార్థంగా సేవ చేస్తూ ఎంతోమందికి చేయూతను ఇస్తున్నారని తెలిపారు. నిస్వార్థంగా సేవ చేయడం ఒక వైశ్యులకే ఉంటుందని భవిష్యత్తులో కూడా వాసవి వనిత క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ కోశాధికారి దోమకుంట్ల జ్యోతి చిటికేసి పద్మ రాధాకృష్ణ భూపతి సంతోష్ కుమార్ పెద్ది సంతోష్ కుమార్ కండెం వంశీకృష్ణ తోపాటు పలువురు వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధుల సేవ.. భగవంతుని సేవతో సమానం

**ఆదిత్య ఆసుపత్రి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** వృద్ధాప్యంలో ఉన్న వారికి సేవ చేయడం భగవంతునికి సేవ చేయడంతో సమానమని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎలుక దేవేందర్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట లోని రామ సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్, ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎడబాటులను చూసి ప్రశాంతమైన జీవితం గడుపుతున్న వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తు కాలంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు వైద్య సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# గణేష్ నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం) :** గణేష్ నిమజ్జనాలను ప్రశాంతమైన ధార్మిక వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. నగరంలో జరగబోయే గణేష్ నిమజ్జనం కొరకు మానకొండూరు, చింతకుంట చెరువుల వద్ద ఏర్పాట్లను సంబంధిత అధికారులు, బీజేపీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మద్దని అన్నారు. శానిటేషన్, విద్యుత్తు, మంచినీటి సౌకర్యం, గజ ఈతగాళ్లు, తదితర ఏర్పాట్లు పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వేడుకలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వై.సునీల్ రావు, మాజీ కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, ఎన్.ప్రవీణ్, బీజేపీ నాయకులు గుగ్గిలపు రమేష్, వాసాల రమేష్, బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అజయ్ వర్మ, లోకేష్, అలాగే మానకొండూరు, కొత్తపల్లి మండల బిజెపి నాయకులు మరియు ఆర్టీవో మహేశ్వర్, ఏసిపి విజయ్ కుమార్, మున్సిపల్ ఎస్.ఈ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి

**పెండింగ్ బిల్లులు చెల్లించాలి : డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి**



**హుస్నాబాద్,సెప్టెంబర్ 4 నినాదం :** హుస్నాబాద్ వివిధ పాఠశాలలను సందర్శించండం జరిగింది. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ డిటియఫ్ సంఘ నియమాలను పని విదానాన్ని తెలియపరిచి, ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపులు చేయాలని, ప్రభుత్వం పూర్తి స్థాయిలో పర్యవేక్షణాధికారి పోస్టులైన డిఇఓ, యంఇఓ పోస్టులను కేటాయించి నింపి పర్యవేక్షణ మెరుగుపరచాలని,బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులను కేటాయించాలని , ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒకఉపాధ్యాయుడిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,అలాగే జిల్లాలో జరిగే డిప్యుటేషన్ ప్రక్రియ ను పాఠశాలల వారిగా కేటాయించిన వివరాలను లిస్టులను ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమములో జి.ప.ఉ.పా హుస్నాబాద్ ప్రదానోపాధ్యాయులు కె. వాసుదేవ్ రెడ్డి,డిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు కె. నారాయణరెడ్డి, కరీంనగర్ జిల్లా బాధ్యులు తిరుపతి,రాష్ట్ర కౌన్సిలర్ వి.వెంకట రమణా రెడ్డి,హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. సంపత్ రెడ్డి, ఈర్య,బి. ప్రభాకర్ రెడ్డి , మల్లయ్య, గోవర్ధన్ రెడ్డి, సతీష్, రవిందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వైద్య వృత్తిలో ఆణిముత్యం డాక్టర్ ఉడుగుల సురేష్

**ఉత్తమ వైద్య సేవలకు ప్రతిరూపం**

**గ్రామీణ ప్రాంత ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే లక్ష్యం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంత ప్రజలకు వైద్యరంగంలో నిస్వార్థ సేవలందిస్తూ విశేష ప్రజాదరణ పొందుతున్న సంజీవని మల్టీస్పెషల్టీ ఆసుపత్రి ఎండి కన్సల్టెంట్ ఫిజీషియన్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఉడుగుల సురేష్. తన లోతైన వైద్య పరిజ్ఞానం, అత్యవసర పరిస్థితుల్లో చూపే అప్రమత్తత, సమయానికి సరైన చికిత్స అందించే నైపుణ్యం వల్ల ఇప్పటికే అనేక మంది రోగుల ప్రాణాలను కాపాడిన ఘనత డాక్టర్ సురేష్ ది. క్రిటికల్ కేర్‌లో ఆయనకు ఉన్న విశేష అనుభవం రోగులు వారి కుటుంబాలకు ఆపద్బాంధవుడిగా నిలుస్తోంది. డాక్టర్ సురేష్ వైద్యరంగంలో కేవలం నిపుణుడే కాక, రోగులతో అనుసరించే అనురాగ భరితమైన మాటలు, ప్రోత్సాహకరమైన ప్రవర్తన వల్ల వారికి ధైర్యం కలిగిస్తూ, త్వరగా కోలుకునేలా చేస్తారు. అందువల్ల ఆయనపై ప్రజలకు ఉన్న నమ్మకం, గౌరవం మరింత పెరుగుతోంది. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంత ప్రజలు ఎప్పుడు అవసరమైనా నమ్మకంగా ఆశ్రయించగల "బెస్ట్ డాక్టర్"గా ఆయన పేరు నిలుస్తోంది.

**పేద ప్రజల పాలిట దేవుడు..**

గ్రామీణ ప్రాంతంలో వైద్య వృత్తిని ప్రారంభించి అనేకమంది సామాన్యమైన కుటుంబాలకు ఆపద సమయంలో తన పరిజ్ఞానంతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా జమ్మికుంట సంజీవని లో వైద్య సేవలు అందిస్తూ రోగుల ప్రాణాలను కాపాడుతూ సామాన్యుల పాలిట దేవుడుగా నిలిచాడు డాక్టర్ సురేష్. ఈ ప్రాంత ప్రజలు ఆయన వైద్య వృత్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా అభినందనలు తెలుపుతున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేయాలి

**కరీంనగర్ సీపీ గౌస్ అలాం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** మున్సిపాలిటీ పరిధిలో వినాయక నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సిపితోపాటు ఏసిపి శ్రీనివాస్ జి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనంనిర్వహించుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు మంటపాల నిర్వహకులను అప్రమత్తం చేస్తూ త్వరితగతిన నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని అగ్నిమాపక సిబ్బందితోపాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరెంట్ ఏఈలు, మేనేజర్ జి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**హై మాస్ట్ లైట్స్ పనుల ఏర్పాట్లు ప్రారంభించిన పర్లపల్లి నాగరాజు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు అన్నారు . గురువారం జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో రెండు ప్రధాన కూడల్ల వద్ద హై మాస్ట్ లైట్స్ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అడిగిన వెంటనే లైట్స్ మంజూరు చేసినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్ కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, ఉమ్మడి రవీంద్ర చారి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం) :** ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని ఈ వృత్తి ద్వారానే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణాలలో ఏర్పాటు చేసినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ సంకల్పానికి మారుపేరని నిస్వార్థతకు గొప్ప నిర్వచనమని చెప్పారు. తనదైన శైలిలో నిర్వాహణ కొనసాగించి దేశ ప్రజల హృదయాలలో జరిగిన చెరగని ముద్ర వేసుకున్నటువంటి మహనీయుడని గుర్తు చేశారు. జయంతిని పరిష్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూ తినిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుల ద్వారానే ఉత్తమమైన సమాజం ఏర్పడుతుందని, విద్యార్థులు ఏర్పరచుకు న్నటువంటి లక్ష్యాలు వారి ద్వారానే సాధ్యమవుతుందని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ చదువు నేర్పిన గురువులను ఎప్పుడు కూడా గుర్తు పెట్టుకోవాలని తెలిపినటువంటి విషయాన్ని పాటిస్తూ విజయాలను చాలా సులువుగా సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి కూడా సర్వేపల్లి మార్గదర్శకాలను పాటిస్తూ, బోధించినటువంటి విషయాలను అమలు పరచడంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. భారతదేశ అత్యున్నత పురస్కార మైనటువంటి భారతరత్న పొందినటువంటి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణానికి నిరంతరం శ్రమిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి చరిత్రలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 13 వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**




**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనిఆబాది జమ్మికుంట 13వ వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు గురువారం సామాజిక కార్యకర్త కొమ్ము నరేష్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్డులో పలు అభివృద్ధి పనులకై చొరవ తీసుకొని సమస్యలు తీర్చాలని ఆయన కోరారు. ఊళ్ళ పోచమ్మ చుట్టూ సీసీ రోడ్డు, గుంట బంగారి పోచమ్మ వెళ్లే దారి గుంతల, బురదమయంగా ఉందని కాబట్టి సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. అలాగే శివాలయం వెనుక నుండి గుండ్ల చెరువు పక్కనుండి పెద్దమ్మ గుడి వరకు ఆనుకొని మట్టి రోడ్లు లో సిసి రోడ్ నిర్మించాలన్నారు. ఇలా వార్డుల లో సమస్యల పై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కొమ్ము నరేష్ తెలిపారు.

## ఘనంగా ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పింగళి రాకేష్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** రాష్ట్ర కాంగ్రెస్ ఫిషరీస్ కార్యదర్శి పింగళి రాకేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ కాంగ్రెస్ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శిగా ప్రస్తుతం ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన రాకేష్ ముదిరాజ్ తనకు ఊహ తెలిసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ జెండాను తన గుండెలపై మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడు. గురువారం రాకేష్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట పట్టణం లోని పలువురు కాంగ్రెస్ నేతలు ఆయన జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్య కర్తగా తన సేవలను అందిస్తున్న రాకేష్ భవిష్య త్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశా భావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ బాబు ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమా ల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీని అభివృద్ధి చేయ డంలో కీలకపాత్ర పోషిస్తున్నాడని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి శాలువాలతో రాకేష్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ సజ్జు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య నాయకులు మిడిదొడ్డి నవీన్ ముద్దమల్ల రవి కనుమల్ల రామకృష్ణ ఎండి సలీం శివ సూర్య శంకర్ ప్రవీణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**ఉన్నత విద్యతోనే మంచి ప్రయోజనం ఉంటుంది**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం**

**రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొ.రాజేందర్ సింగ్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఎదగాలని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొ. రాజేందర్ సింగ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామిక వేత బచ్చు భాస్కర్ సహకారంతో రెండవ సంవత్సరం ప్రిన్సిపాల్ డా. బి రమేష్ అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం జాయింట్ డైరెక్టర్ వర్చ్యువల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులు పీజీ, లా, వంటి ఉన్నత చదువులకు సిద్ధం కావాలన్నారు. జెఎన్ యు వంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించాలన్నారు. ఉన్నత చదువులతో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలు రాయాలన్నారు. సివిల్స్, గ్రూప్ -1 వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించాలన్నారు. కళాశాలలోని అధ్యాపకులు విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. జనరల్ స్టడీస్, జనరల్ నాలెడ్జ్, సబ్జెక్టుల పై పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. సివిల్స్, గ్రూప్-1,2, వంటి పరీక్షలపై అవగాహన పెంపొందించాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహించిన పూర్వ విద్యార్థి బచ్చు భాస్కర్ ను, కళాశాల ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, డా.కే. గణేష్, డా. శ్యామల, డా. మాధవి, రాజకుమార్, ఉమాకిరణ్, డా.ఎంబాడి రవి, ఎల్.రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, శ్రీనివాస్, ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, రమేష్,

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ రమేష్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జాతీయ లోక్ అధాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు సూచించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్, 13 న జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించనున్న నేపధ్యంలో గురువారం న్యాయవాదులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించుటకు న్యాయవాదులు కృషికి చేయాలనీ వారు సూచించారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, పోక్సో కోర్టు స్పెషల్ పిపి. ఎన్. విష్ణువర్ధన్ రావు, సీనియర్ న్యాయవాదులు పి.ఆనంద రావు, సంగేమ్ రవీందర్, ఎం.రాజ్ కుమార్, జి. ప్రియాంక, ఎం.రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి నిధులు వినియోగించాలి

**-కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా మినరల్ డెవలప్మెంట్ నిధులు సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో డిఎంఎఫ్టి మేనే జింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన రంగాలకు డిఎంఎఫ్టి నిధులు సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. పారిశ్రామికీక రణ వల్ల ప్రభావితం అవుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలైన ఆరోగ్యం, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని నిధులు వినియోగించాలని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, పారదర్శకతతో అమలు చేయాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డి.ఎం.ఎఫ్.టి మేనేజింగ్ కమిటి సమావేశాలు నిర్వహించాలని, ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ బాబూరావు, మైనింగ్, సంక్షేమ, వ్యవసాయ, విద్యా, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

**దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలే...**
**-కలెక్టర్ రాహుల్ శర్మ**

వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే యూరియా కొరత తీర్చాలి

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 4( నినాదం):** రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు రాస్తున్నారని . వెంటనే రైతులకు సరిపడా వీరిని అందించాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**ఎస్పీ శరత్ చంద్ర పవర్**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (నినాదం):** నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి. ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన దాదాపు100 సీసీటీవీ కెమెరాలను స్థానిక యమ్.ఎల్.ఏ బత్తుల లక్ష్మా రెడ్డి, యమ్.ఎల్.సి శంకర్ నాయక్,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, కలసి పట్టణ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పటణంలో ఏర్పాటు చేసిన దాదాపు 100 కెమెరాలు పోలీస్ స్టేషన్ కి కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేస్తూ ప్రారంభించి మాట్లాడుతూ అన్ని ప్రధాన కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ సిసిటీవీ కెమెరాలను పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఎంతో దోహదపడతాయని తెలిపారు. వీటిని ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో దోహదపడతాయని తెలిపారు.జిల్లాలో అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసిటివి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినమని తెలిపారు. ప్రతి కాలనిలో వ్యాపార సముదాయాల్లో గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు.ఈ సందర్భంగా పట్టణ వ్యాపార సముదాయాల యజమానులు మరిన్ని నూతన సిసిటివి కెమరాలను ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించి పలు రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. మీ ర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రా జు, రెండవ టౌన్ సీఐ రామనర్సయ్య, ఒకటవ టౌన్ సీఐ నాగభూషణ,రూరల్ సీఐ పి.యన్. డి ప్రసాద్ పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులర్పించిన పీసీసీ సభ్యులు రామానంద్



**నర్సంపేట, సెప్టెంబర్ 4(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన 23వ వాస్తవ్యులు వరంగంటి బుచ్చమ్మ అనారోగ్యంతో గురువారం మరణించడం జరిగింది. ఆమె మృతదేహంపై టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేవండ్ల రాంబాబు, 23వ వార్డు అధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాస్, 24వ వార్డు అధ్యక్షుడు కోల చరణ్ గౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగెల్లి సారంగం గౌడ్, మాజీ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొలువుల వెంకటేశ్వర్లు, దూడేల సాంబయ్య, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, గద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ రక్ష ప్రోగ్రాంను తనిఖీ చేసిన డిఎంఎచ్ఓ



**నర్సంపేట, సెప్టెంబర్ 4(నినాదం):** నర్సంపేట పట్టణం లోని టీటీడీబుల్యూ జూనియర్ కాలేజీలో నిర్వహిస్తున్న కిషోర్ రక్ష ప్రోగ్రాంను వరంగల్ డిఎంఎచ్ఓ డా. బి. సంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. పిల్లలు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు డిఎంఎచ్ఓ సాంబశివ రావు వివరించారు. ఈ కార్యక్రమం లో బాంజీపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్. అరుణ్ చంద్ర, పిఎచ్ సి సూపర్ వైజర్ రామలింగయ్య, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, ఆరోగ్య కార్యకర్తలు రాజమణి, పద్మ, లక్ష్మన్, ఆశ కార్యకర్తలు, కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, సెప్టెంబర్ 4(నినాదం):** నర్సంపేట మండలం గుర జాల గ్రామంలో నానో యూ రియా అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూ రైతు లు పంటలకు నానో యూరి యా వాడాలన్నారు. యూరి యా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుందని సూచిం చారు. అధికారులు కూడా రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మాదవరెడ్డి సూచిం చారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చని, కావున తక్కువ సమయం తక్కువ నీరుతో,సమయం వృధా కాకుండా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దొంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్.సత్య శారదా దేవి గ,జెసి సంధ్యారాణి , ఆర్డీవో ఉమారాణి , మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేయండి

**ఆలయ పునఃప్రారంభోత్సవానికి సీఎంను ఆహ్వానిస్తాం**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ, పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు రేగొండ ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పునఃప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామి వారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్ధ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 04 (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పూల బజార్ లో శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో భక్తులందరికి మంచి జరుగుతుందనే, అన్నదాతలు అడనియా చెన్నమ్మ లాల్ సింగ్ దంపతులు,కుమారుడు సుధీర్, కుమార్తె ఉజ్వల గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి పిండివంటలను సమర్పించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వ్యాపారాలు లాభర్జనలో సాగాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని,చదువుతున్న పిల్లలకు జ్ఞానం, శ్రేయస్సు విఘ్నేశ్వరుని కరుణాకటాక్షాలతో కలుగుతుందన్నారు.నేటి యువత ఆధ్యాత్మిక చింతనలో విగ్నేశ్వరుని పూజలు చేయడం,దగ్గరుండి వంటకాలు చేసి భక్తులకు వడ్డించడం జరుగుతుంది.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని అందరితో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు,మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు..

# లంబాడీలు ఐక్యతను చాటుకోవాలి

**- ఛలో వరంగల్ ర్యాలీని విజయవంతం చేయండి**
**- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్ నాయక్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** లంబాడీల ఐక్యతను చాటుకునేందుకు లంబాడీల రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ లను కాపాడుకునేందుకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. హనుమకొండ నక్కలగుట్టలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యావంతులు కుల సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, సామా జిక కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలను గిరిజన తెగ నుండి తీసివేయాలని కొంతమంది కోయ, గోండు నాయకులు లంబాడీలను దూషించడమే కాకుండా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు సుప్రీంకోర్టులో కేసు ఫైల్ చేసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో న్యాయబద్ధంగా శాంతియుత బలప్రదర్శనతో ఎదుర్కొనేందుకు లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగిందని, ఇందుకు 25 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న హన్మకొండ ఏకశిలా పార్క్ సమీపంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు. అమరుడు ఠాణునాయక్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పదివేల మంది లంబాడి బిడ్డలతో "లంబాడీల శాంతి ర్యాలీ" నిర్వహించి ఆత్మగౌరవాన్ని చాటుకోవాలనీ ఆయన పిలుపునిచ్చారు. యావత్తు లంబాడి జాతి రాజ్యాంగబద్ధంగా లభించిన రిజర్వేషన్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క లంబాడి బిడ్డపై ఉందన్నారు. చలో వరంగల్ విజయవంతానికి ప్రతి లంబాడి బిడ్డ కృషి చేయాలని, స్వచ్ఛందంగా ప్రతి తండా నుండి లంబాడి బిడ్డలు వరంగల్ సభకు తరలివచ్చి ఐక్యతను ఆత్మగౌరవాన్ని చాటుకోవాలన్నారు.

# వినాయకుడికి దీపోత్సవం



**మహాదేవపూర్ సెప్టెంబర్ 4, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వినాయక మండపం వద్ద వినాయకుడికి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ భవనంలో నిర్వహించిన వినాయక నవరాత్రులలో భాగంగా 8వ రోజు వినాయకుడి వద్ద రంగులతో అలంకరించి పిండి జ్యోతులను వెలిగించి మహిళలు ఆ గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, పిఎసిఎస్ డైరెక్టర్ చిటికేసి సవిత, పోల్సాని సునీత, చిటికేసి సునీత, కలికోట వనజ, రమ, పద్మజ, బుస్స సునీత, దేవునూరి గీత, సిరిపురం రేఖ, రాజ్యలక్ష్మి తో మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు డిమాండ్ మేరకు యూరియా అందించాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 4(నినాదం):** నియోజకవర్గం లోని రైతులకు డిమాండ్ మేరకు యూరియా సరఫరా చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎం. రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు గురువారం పంపిన లేఖ రాశా రు. తెలంగాణ రాష్ట్రంలో నేడు ఎక్కడ చూసినా యూరియా కొరత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం ముందు చూపు లేక నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా క్యూ లైన్లు, రోడ్లపైన రైతన్నలు దర్శనమిస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఈ సమస్య ఇంకా తీవ్రంగా ఉందన్నారు.కాంగ్రెస్ అసమర్ధ విధానాల వల్ల అన్నదాత రోడ్డు పాలు కావలసి వచ్చిందన్నారు. అన్నం పెట్టే అన్నదాత నేడు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్ధరాత్రి పాక్స్ సెంటర్ల వద్ద దోమల లో ఒకే యూరియా బస్తా కోసం నెల రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి నేడు నెలకొందన్నారు. పసిపాప నుంచి పండు ముసలివాళ్ళ వరకు నేడు క్యూ లైన్ లో నిల్చోవలసిన పరిస్థితి దాపురించిం దన్నారు. మాజీ సిఎం. కేసీఆర్ హయాం లో గత పది ఏళ్లలో రైతులకు యూరియా కొరత లేకుండా చేశారన్నారు. నియోజక వర్గాల్లో యూరియా కొరతపై ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. 50 పైచిలుకు సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన మీరు కనీసం రైతులకు నాలుగు యూరియా బస్తాలు ఇవ్వలేక పోతున్నారన్నారు. నేడు రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూస్తుంటే తీవ్రమైన బాధ కలుగుతుందన్నారు.యూరియా లేక పంటలు ఎర్రబడుతున్నాయన్నారు. ఇకనైనా ప్రభు త్వం తక్షణమే స్పందించి వ్యవసాయం యూరియా కొరతపై సమీక్షలు నిర్వ హించి జిల్లాకు,నియోజకవర్గానికి డిమాండ్ మేర యూరియా అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేసున్నానని మాజీ ఎమ్మెల్యే పెద్ది లేఖలో తెలిపారు.

# ఉపాధ్యాయులను సత్కరించిన విద్యార్థులు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 4, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశపు రెండవ రాష్ట్రపతి అని తాను చేసిన ఉపాధ్యాయ సేవలే ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయని అవి ఎంతో సంతృప్తినిచ్చాయని తన జీవిత చరిత్రలో రాసుకున్నాడని తెలిపారు. సెప్టెంబర్ 5 ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన రోజని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజయ్య, రమేష్, లచ్చయ్య, అనిల్ కుమార్, సమ్మయ్య, షాజహా, అనిత, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెప్పు కోసమే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 04(నినాదం):** అధిష్టానం మెప్పు కోసమే మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారే తప్ప ఎందులో నిజం లేదని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. మహాముత్తారం మండలంలో బీజేపీ ధర్నాపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన ప్రతి విషయంలో వాస్తవం లేదని, బీసీ వసతి నిర్మాణం గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీసీ హాస్టల్ నిర్మాణ అనుమతి విషయంలో కాంగ్రెస్ విఫలం అయిందని ఒప్పుకున్నట్లేనా అని ఎద్దేవా చేశారు. జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ఎప్పుడు ప్రారంభం అయ్యాయో తెలియనిస్థితిలో ఉన్నారన్నారు. బాలికల వసతి గృహ నిర్మాణం కోసం ఓ పేపర్ పట్టుకుని నిధులు మంజూరి అయ్యాయని నమ్మించే ప్రయత్నాలు చేశారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలు, విద్యార్థుల అవస్థలపై పోరాడితే అబద్దాలతో మోసం చేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. విద్యావ్యవస్థ బలోపేతం విషయంలో బీజేపీ తరపున పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# 108 రకాల పదార్థాలతో గణేషునికి ప్రత్యేక పూజలు




**చింతపల్లి, సెప్టెంబర్ 4 (నినాదం) :** మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ విగ్రహ మండపం వద్ద స్వామివారికి 108 రకాల పదార్థాలతో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 రకాల పదార్థాలను భక్తులకు పంపిణీ చేశారు. బాల గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పతకాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆగస్ట్ 27 నుండి 31 వరకు చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులు తెలంగాణా రాష్ట్రం తరుపున పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ), కోచ్ గోసిక అశోక్ లు తెలిపారు. పాయింట్ ఫైటింగ్ ఎంగెస్ట్ కేటగిరీ 28 వెయిట్ విభాగంలో మాదాసి విధిష దేవి కాంస్య పతకం, కిక్ లైట్ ఫైటింగ్ ఎంగెస్ట్ 28 వెయిట్ విభాగంలో తాడబోయిన హరిణి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను తెలంగాణా రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి మహిపాల్ లు ప్రత్యేకంగా అభినందించి నట్లు మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**నిమజ్జన కార్యక్రమాలు మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరపాలి**

**గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో (నినాదం ) సెప్టెంబర్ 5 : గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ లో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. తాండూర్ పెద్ద చెరువు వద్ద, మంచిర్యాల పట్టణం లో నిమజ్జన శోభా యాత్ర జరిగే రూట్, పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం పాయింట్ ను పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ , మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.పోలీస్,ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... మంచిర్యాల జోన్ పరిధిలో వినాయక నిమజ్జనం, శోభయాత్ర బందోబస్తు రామగుండము కమిషనరేట్ పరిధిలోని నిమజ్జన ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జోన్ పరిధిలో 2334 పెద్దపల్లి జోన్ పరిధిలో 2524 మొత్తం 4858 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అట్టి విగ్రహాలను ప్రధానంగా కమీషనరేట్ పరిధిలో 47 నిమజ్జన ప్రాంతాలు అందులో మంచిర్యాల జోన్ లో ఎక్కువ విగ్రహాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కర ఘాట్ లక్షెట్ పేట్, గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల, ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం, గోదావరి బ్రిడ్జి, పెద్ద చెరువు చెన్నూర్, పోచమ్మ చెరువు బెల్లంపల్లి అదేవిధంగా పెద్దపల్లి జోన్ లో గోదావరి బ్రిడ్జ్, మంథని గోదావరి వద్ద, పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ చెరువు లలో నిమజ్జనం చేయడం జరుగుతుందని పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుం దని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూ మెంట్ను పర్యవేక్షణ చేయడం జరుగు తుంది. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉం డగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తర లించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతు లు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవి స్తుందని అన్నారు. నిమజ్జన సమయంలో పోలీసు యొక్క సూచనలకు అనుగుణ ముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచిం చారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రు లను ముగించుకొని జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ, ఎస్ఐ లు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మంథని టౌన్ సెప్టెంబర్ 04 (నినాదం): మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిష్యు మాట్లాడుతూ డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచలంచెలుగా ఎదుగుతూ దేశంలో ఉన్నతమైన రాష్ట్రపతి పదవిని చేపట్టి ఆ పదవికి వన్నెతెచ్చారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని యువత, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, శేఖర్, దుర్గం కృష్ణ, శ్రీధర్, ఫర్జానా, మానస, రజిత, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్ ,దుర్గరాజు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులైన నేటి ఉపాధ్యాయులు

**-పాఠశాలల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం**



ధర్మారం సెప్టెంబర్ 4 (నినాదం): విద్యార్థిగా బాల్య దశలో శ్రీకారం చుట్టిన విద్యాలయం అది..వారంతా చిన్ననాడు బుడిబుడి అడుగులు వేసుకుంటూ నడిచిన బడి అది.... తర్వాతి కాలంలో జీవితంలో ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతు న్నారు వారు...ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారిని తమ కు చదువు నేర్పిన బడి ఆత్మీయంగా ఆహ్వానం పలికింది నేడు, వివరాలలోకి వెళితే పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఐదు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల సందర్భంగా అక్కడి విద్యార్థులు ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. అలాగే శాయంపేట ప్రాథమిక పాఠశాలలో కూడా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పత్తిపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేంద్రరావు ఇదే మండలంలో ప్రాథమికోన్నత పాఠశాల కీల వనపర్తి లో ఎస్ జి టి గా పనిచేస్తున్న ఈగం సంతోష్ కుమార్ కొత్తపల్లి ఎస్సిని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న అల్లు దాసరి రవి, కటికనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్లలో పనిచేస్తున్న ఈగం రాజేందర్ లను పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా వారిని సన్మానించారు. వీరంతా వారి చిన్ననాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా వారు నెమరు వేసు కున్నారు. ఈ కార్యక్రమంలో నూతి మల్లన్న గంధ్రాటి శ్రీలత అనుమల శారద సిరిపురం సునీల్, చెక్కపల్లి అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు మొక్కులు చెల్లించుకున్న ఎస్సై



ధర్మారం సెప్టెంబర్ 4 (నినాదం): మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఈరోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎస్సై ప్రవీణ్ కుమార్, రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక నర్సింగాపూర్ మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి ధర్మారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, సుధాకర్ రెడ్డి మల్లారెడ్డి సత్తిరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో అల్పాహారం పంపిణీ



మంథని సెప్టెంబర్ 4 (నినాదం): వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా మంథని మున్సిపల్ పరిధిలోని సావిత్రిబాయి పూలే కాలనీలో నెలకొల్పిన గణేష్ మండపంలో ఏకాదశి సందర్భంగా మంథని మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. బుధవారం సాయంత్రం గణేష్ మండప ఆవరణంలో భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, కమిటి సభ్యులు అల్పాహారం అందజేసిన పుప్పాల తిరుపతిని శాలువాతో సన్మానించి ఆదిదేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు.కమిటి సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే**



సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(నినాదం): గణేష్ నిమజ్జనం సమయంలోమంటపాలని ర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువువద్ద నిమజ్జనం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిమజ్జనం చే యాలని ఆయన అన్నారు. వినాయక చవితి పం డుగను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారని,శాం తియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జ రుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మా ర్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావ ణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు ర మేష్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు పన్నాల రాములు, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగు, తోర్రి కొండ ప్రభాక ర్, పడాల అజయ్ గౌడ్, నోముల శ్రీనివాస్ రెడ్డి తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## విద్య నేర్పే గురువులకు సమాజంలో గౌరవం



సుల్తానాబాద్, సెప్టెంబర్ 04(నినాదం): విద్య నేర్పే గురువులకు సమా జంలో గౌరవం దక్కుతుందని మండల విద్యాధికారి మహేష్ అన్నా రు. పెద్దపల్లి జిల్లాకాల్వ శ్రీరాం పూర్ మండలం పెగడపల్లి గ్రా మంలోని సన్ షైన్ పాఠశాలలో ముందస్తు గా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర లు పోషి స్తూ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు చెప్పి తమ ప్ర త్యేకతను చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మహేష్ హాజరై, ఎంతో మంది వి ద్యార్థులను ఉన్నతమైన స్థానాలకు ఎది గేందుకు గురువులు ముఖ్యపాత్ర పోషిస్తారని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుల బృందం కలిసి ఎంఈఓ మహేష్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉ పాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అని అన్నా రు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పి ల్లలందరూ తమ ఒక్క తరగతి క్లాస్ టీచర్ ను స న్మానించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ సయ్య ద్ నసీర్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అం జుమ్, జెస్సి, సుప్రియ, సుమలత, అభిలాష, మ హాలక్ష్మి పాల్గొన్నారు.

## గణనాధుని దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



సుల్తానాబాద్, సెప్టెంబర్ 04(నినాదం): గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉం డాలని పురాతన శివాలయ చైర్మన్ అల్లంకి సత్య నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగం గా గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని పురాతన శివాలయం శ్రీ గణపతి మండపం వ ద్ద అల్లంకి భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతు లువారి కుమారుడు అల్లంకి అరుణ్ కుమార్ కో డలు మనిషా,కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణులు వల్ల కొండ మహేష్ వేదమంత్రాల మహోత్సవంగా పూ జ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, శ్రీ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంద సుఖసంతోషాలతో ఉండాలని కోరానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు

**-ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఇన్చార్జి సాగి అజిత్‌కుమార్**



మంథని సెప్టెంబర్ 4 (నినాదం): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మం థని నియోజకవర్గ ఇన్చార్జ్ సాగి అజిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రం లో భారీ వర్షాలు ,వరదలతో ప్రజలు సతమతమ యితుంటే , యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా వారి సమస్యలు సైట్ ట్రాక్ పట్టించడానికి ఆదివారం అర్ధరాత్రి వరకు అసెంబ్లీ నడిపి కాలేశ్వరం మీద చర్చపెట్టి ఫెయిల్ అయ్యారని ,చివరికి సిబిఐ కి అప్పచెప్పి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందాలని కుట్ర చేశారని, దానికి మైలేజీ రాకపోవడంతో కవితను పావుగా మార్చుకొని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులుగా ఎంపిటీసీ, జడ్పిటీసి స్థానాలకు పోటీ చేసే పది మండలాల అభ్యర్థులు తమ దరఖాస్తులు సమర్పించాలని రాష్ట్ర కమిటీ దరఖాస్తులను పరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## మానసిక వికలాంగురాలుపై లైంగిక వేధింపులు

పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 04 (నినాదం): జూలపల్లి మండల కేంద్రంలో మానసిక వికలాంగురాలినీ లైంగికంగా వేధింపులకు గురి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. జూలపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 30, 2025 రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల మధ్య సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి మానసిక వికలాంగురాలు అయిన బాధితురాలని అదే గ్రామానికి చెందిన కొప్పుల మహేందర్ తండ్రి నారాయణ, 35 సం,,రాలు అనునతడు లైంగిక వేధింపులకు గురి చేసినడని బాధితురాలు యొక్క తల్లి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనదని జూలపల్లి ఎస్ఐ సి. హెచ్ సనత్ కుమార్ తెలపడం జరిగింది.

## విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 04 (నినాదం): పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యా శాఖలో ఇటీవల వచ్చిన పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత రాకుండా మండల పరిధిలో అవసరమైన చోట అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సింగల్ టీచర్ స్కూల్ సంఖ్య తగ్గించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించి బోధన విధానం మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పిల్లలు అధికంగా భాగస్వామ్యం అయ్యేలా బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్,ఎస్.ఓ.లు షేక్ ,మల్లేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గోన్నారు.

## గాయత్రి కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 04 (నినాదం): పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. దీని లో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ కేక్ కట్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్ గా, మరియు వైస్ ఛాన్సలర్ మన దేశానికి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించారని, వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించడం జరిగిందని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని పార్టీలు

**అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్లకే పరిమితమయ్యాయి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**




మంథని టౌన్ సెప్టెంబర్ 04 (నినాదం): మంథని పట్టణంలో ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకులు కరువయ్యారని అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని మండల పరిధిలో యువతి, యువకులు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని స్థానిక అధికార,ప్రతిపక్ష పార్టీలు యువతి, యువకుల భవిష్యత్తును విస్మరించాయని ఆయన ఆరోపించారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన మంథని అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని ఆయన తెలిపారు. నాయకుల మాట ఏమోగానీ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అధికారులకు సైతం మంథని అభివృద్ధిపై పట్టింపు లేదని ఆయన అన్నారు. నడిరోడ్లపై పశువులు సంచరించిన మున్సిపల్ కమిషనర్ గానీ సంబంధిత మున్సిపల్ అధికారులు గాని పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని అభివృద్ధి అంటే అధికార ,ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడమేనా అని ఎద్దేవా చేశారు. విద్యార్థుల కోసం మంచి విద్యాలయాలను నిరుద్యోగ యువతీ, యువకుల కోసం పరిశ్రమలను ఏర్పాటు చేయడం పైన అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు దృష్టి పెట్టాలని అన్నారు. మంథని అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎన్నికల్లో యువత రాజకీయంలోకి రావాలని యువత రాజకీయంలోకి వస్తే మంథని అభివృద్ధిలో మార్పు వచ్చే అవకాశం ఉందని నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే యువకులకు మంథని ప్రజలు స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. యువతకు రాజకీయ అవకాశం ఇస్తే మంథని అభివృద్ధిలో మార్పు వస్తుందని అన్నారు. యువత రాజకీయాలలోకి రావడాన్ని డివైఎఫ్ఐ ఎప్పుడు స్వాగతిస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు భాస్కర్, రమేష్, మహేష్ ఉపాధ్యక్షులు సాయి,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్**

**సరిహద్దు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా**



సుల్తానాబాద్, సెప్టెంబర్ 04(నినాదం): ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ ర్రెపల్లి మాజీ సర్పంచ్, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ హామీ ఇ చ్చారు. సరిహద్దు సమస్య ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారా నికి కృషి చేస్తానని అన్నారు. గురువారంసుల్తానా బాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో గౌడ సంఘం భూ సరిహద్దు సమస్య పై రెవెన్యూ అధి కారులతో సమావేశమై చర్చించారు. 2 గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలు లేకుండా త్వరితగతి న సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను కోరా రు. తహసీల్దార్ స్పందించి సర్వే నిర్వహించి బౌం డరీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని గౌడ సంఘం నాయకులకు తెలియజేశారు. అ నంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పడాల అజయ్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పె ద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ స ర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,కాంగ్రెస్ సీనియర్ నా యకులు, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ ప్రముఖు లతో కలిసి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీ వినాయక నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా గణపతుల ని మజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని ని ర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్ తోపాటు వి విధ గ్రామాల నాయకులునోముల రాజిరెడ్డి, మా జీ సర్పంచ్ విజేందర్, గట్టేపల్లి గ్రామ శాఖ అధ్యక్షు లు మూల సత్యం గౌడ్, నీరుకుల్ల గ్రామ శాఖ అ ధ్యక్షులు కోటగిరి రమేష్ గౌడ్, రేగడి మద్దికుంట, అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాకేష్, మల్ల య్య, మాజీ ఎంపీటీసీ మల్లయ్య ,మాజీ ఉప స ర్పంచ్ మల్లయ్య, భాస్కర్ గౌడ్ యువకులు తది తరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు



ఆసిఫాబాద్, సెప్టెంబర్ 4 (నినాదం): గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సమగ్ర గిరిజన సంస్థ కార్యాలయ వసతి గృహాల మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఖుస్బు గుప్తా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్నారని, నిమజ్జనాన్ని ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండపం వద్ద చిన్నారులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఆమె వెంట ఐటిడిఏ ఏవో దామోదర్ స్వామి, సహాయ కోశాధికారి పవన్ కుమార్, పిహెచ్ఓ సందీప్ కుమార్ , ఏపీఓపివిటీజీ మెస్రం మనోహర్, ఐ టి డి ఏ కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 04(నినాదం): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు వెంటనే ఇంటి పనులు మొదలుపెట్టాలని, ప్రభుత్వం నాలుగు విడుతలుగా లబ్ధిదారుల అకౌంట్లలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆల్బర్ట్, డిప్యూటీ తహసీల్దార్ చిన్ను, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, భాజపా మండల అధ్యక్షులు రాజేశ్వర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, నాయకులు ఘనపురం నాగేష్, అన్నం గణపతి, నానయ్య, ప్రభాకర్, అనంత్ రావు, శంకర్, శ్రీనివాస్, నారాయణ, మహేష్, కాంతారావు, పురుషోత్తం, గోపాల్, దామోదర్, అంజన్న, రామయ్య, సాయి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



హుజూర్ నగర్ ,సెప్టెంబర్ 04,( నినాదం ): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డి గూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాల్ రెడ్డి సావిత్రమ్మ,లక్కమల్ల రాముల,సైదమ్మ- ఉపేందర్, అనంతు శ్రీను మంగ,ఎల్లయ్య, నాగలక్ష్మి వెంకటేశ్వర్లు, రమాదేవి దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



మంచిర్యాల, సెప్టెంబర్ 4 (నినాదం): పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలనీ మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో ని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఘ నంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహించుకోవాల న్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు, స్థానిక సీఐ ,ఎస్సై, లు తదితరులు పాల్గొన్నారు

# పేదల కోసమే సంక్షేమ పథకాలు

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీలో ఎమ్మెల్యే





**మణుగూరు సెప్టెంబర్ 4 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలను ఆదుకునే అందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్నికాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం మణుగూరు మండలంలో సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు పట్టాలు 37 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రతి పేద కుటుంబాన్ని లక్షాధికారిగా చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రవేశపెట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా నిరుపేదలను గుర్తించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎటువంటి అవకతవకులకు, అవినీతికి పాల్పడకుండా ఉండేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇండ్ల పంపిణీలో దళారులు మాటలు అవినీతి అక్రమాలకు పాల్పడే వారికి డబ్బులు ఇవ్వకుండా పారదర్శకంగా ఉండే విధంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దారిద్రరేఖ అంచున జీవిస్తూ కూలీ నాలి పనిచేసుకునే నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లనుమంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మేము జీవితంలో ఎప్పటికీ ఇల్లు నిర్మించుకోలేము నిరాశ నిస్పృహల మధ్య కాలం గడిపే పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లనుమంజూరు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టే విధంగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేదవారి ఇళ్లల్లో పేదవారి ముఖంలో సంతోషాన్ని చూడడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు పొందిన లబ్ధిదారులు చాలా ఆనందంగా ఉన్నారని వారి బాధలను రాష్ట్ర ప్రభుత్వమే చాలావరకు పరిష్కరించడం జరిగిందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడికి కూడు గుడ్డ కల్పించడమే ఇందిరాగాంధీ లక్ష్యం అని అదే లక్ష్యంతో ఈ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే పేదలకు విద్య వైద్యం మారుమూల ప్రాంతాలకు రహదారులు విద్యుత్తు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులైన తాసిల్దారు అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎం పి ఓ వెంకటేశ్వ రావు, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు అభిమానులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# కొండలు ఎక్కి దిగుతూ...




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రతాపగిరి కొండలను జిల్లా అధికార యంత్రాంగం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అటవీశాఖ అధికారి నవీన్‌రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్‌లు గురువారం ప్రతాపగిరి కొండలను ఎక్కారు, సుమారు ఆరు కిలోమీటర్లు కాలినడకన నడిచి కొండలు ఎక్కి చివరి ప్రాంతాలను పరిశీలించారు. ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికరుల సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాగా జిల్లా అధికారుల పరిశీలన ఆద్యంతం ఆసక్తిగా మారింది.

– జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు 4 (నినాదం):** ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ ల ప్రకారం నిర్మాణం పక్కాగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలగవద్దని మంత్రి తుమ్మల నిధులు మంజూరు చేశారని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలని, ఏజేన్సీ వారు అద నపు బృందాలు ఏర్పాటుచేసుకొని, వ్యవసాయ సీజన్ లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, వివరాలు తెలిపేలాగా ఎల్ఈడీ బోర్డులు, విశాలమైన పెద్దపెద్ద షెడ్ లు, సరుకు నాణ్యత తెలిపే గ్రేడింగ్ యంత్రాలు, తేమశాతం నిర్ధారించే మిషన్లు, స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆరు ప్రాంతాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, నాలుగు టాయిలెట్ కాంపెక్స్ లు, రైతుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్, ఇస్కాన్ సహకారంతో రుచిక రమైన భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమం తరావు, వైస్ చైర్మన్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌డిఆర్ నిధులను నిర్ణీత కాలంలో ఖర్చు చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (నినాదం)** గత ఏడాది 24-25 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి జిల్లాలో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాలకు కేంద్ర విపత్తు నిర్వహణ ద్వారా మంజూరు అయిన రూ.3 కోట్ల నిధులను ఖర్చు చేసి యుసిలు సిద్ధం చేసి పంపించేం దుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల జిల్లా అధి.కారులను కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వర్షాలు, గతంలో కురిసిన వరదల వల్ల ఎక్కడెక్కడ నష్టం వాటిల్లిందొ వాటికి మరమ్మతుల కొరకు ఖర్చు చేసిన బిల్లులు సిద్ధం చేయాలన్నారు. గురువారం కలెక్ట రేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ, రోడ్లు భవనాలు, సంక్షేమ శాఖ, వైద్యఆరోగ్యశాఖ, నీటిపారుదల, మున్సిపాలిటీ శాఖలకు సంబంధించిన నష్టాలు, చేపట్టిన మరమ్మతు పనులను కలెక్టర్ సమీక్షించారు. ఎడతెరపి లేని వర్షాల వల్ల డ్యామేజ్ అయిన అంగన్వాడి భవనాలు, రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మహిళా సంఘ భవనాలు, మిషన్ భగీరథ ట్యాంకులు తదితర మరమ్మతుల కోసం కేంద్ర విపత్తుల నిర్వహణ శాఖ ద్వారా రూ.3 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని, వాటిని సకాలంలో సద్వినియోగం చేసుకొని యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. పనులు ఏంత మేరకు పూర్తయ్యాయి, ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరు వరకు పనులను సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడెక్కడ ఎంత నష్టం జరిగిందో నివేదిక ఇవ్వాలని, వాటికి సంబంధించిన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యాశాఖ అధికారి మహమ్మద్ గని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, మున్సిపాలిటీ కమిషనర్లు వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి అధికారులు, ఇరిగేషన్ శాఖ ఈఈ మధుసూదన్ రావు, డిఈ అబ్దుల్ గఫార్, డి. సెక్షన్ సూపరింటెండెంట్ మదన్మోహన్ పాల్గొన్నారు.

# జంతు సంక్షేమ కేంద్రం ఏర్పాటు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ సెప్టెంబర్4( నినాదం):** జంతువుల సంక్షేమం, సంరక్షణకైమిర్యాలగూడ పట్టణం సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని (జంతు జననం నియంత్రణ కేంద్రం) ఏర్పాటు చేయడం సంతోషమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ సమీపంలోని అవంతిపురం వద్ద సుమారు రూ.60లక్షలతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్‌కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. సమావేశంలో వారు మాట్లా డుతూ.. ఇక్కడ ఏర్పాటు చేసి ఎనిమల్ బర్త్‌కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు, స్టెరిలైజేషన్లు, జంతు వులను సంరక్షించేందుకు అవకాశం ఉందని,ముఖ్యంగా కుక్కలజనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్నిరకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు, కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశంఉందని,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషిచేస్తామని తెలిపారు. మిర్యాలగూడ పట్టణం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం శాండ్‌బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కలదాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధికుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదులాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతుజనన నియంత్రణ కేంద్రాలు లేవని, దాన్ని దృష్టి లో ఉంచుకొని నల్గొండజిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెం టర్‌ను ఏర్పాటు చేయాలని ఎన్జీవోతో ఒప్పందం చేసు కొని నల్గొండ మోడల్‌లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడంజరిగిందని తెలిపారు. మున్సిపాలిటీతో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు. కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశువైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు. ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రెబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్నవారందరూ టీకాలు వేయించుకోవాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలి టీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పా టు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడిం చారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడారు.

# ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్



టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.

NINADAM CINEMA

# పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

## విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామీనన్




జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది.

తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు. కేరళ యువతి, ఢిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది.




# పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి

## గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్



అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేప థ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచు కున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరు కోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అను భూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపి ల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడి యా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపో యిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ-చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెం ట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టుగా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసంముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటీకి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభి మా నులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియే టర్లోకి రానుండగా..ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతు న్నాం. ఈసినిమాలో అనుష్క పాత్ర అరుం ధతికి మించి ఉంటుందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శక త్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో షీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపో యేలా ఉంటుందనే అంచనాలున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787